APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 06 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 92 | పేజీలు : 12 | వెల : 5/-



కారులో 4కోట్లు !

2లో..



## ఒక్క సారీ.. వదిలేయండి!

### హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణ

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ శుక్రవారం కోర్టుకు వచ్చారు. గతంలోనే హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదు. దీంతో హైకోర్టు తీవ్రంగా పరిగణించి ఆదేశాలు జారీచేసింది.



దీంతో ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా

మిగతా 2వ పేజీలో..



# భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా

మిగతా 2వ పేజీలో..



## పుతిన్‌కు రాష్ట్రపతి విందు

- ఆహ్వానం అందని కాంగ్రెస్
- అనూహ్యంగా శశిథరూర్‌కు ఆహ్వానం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రెండ్రోజుల భారత్ పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందు ఇవ్వనున్న క్రమంలో కాంగ్రెస్‌కు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కానీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి కానీ ఆహ్వానం దక్కలేదు. అయితే ఇందుకు భిన్నంగా ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌కు మాత్రం ఆహ్వానం లభించింది. పార్టీ లైన్స్‌కు భిన్నంగా శశిథరూర్ ఇటీవల బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కాంగ్రెస్ వర్గాల్లో విమర్శలు వెలువడుతున్న క్రమంలో తాజా పరిణామం చోటు చేసుకుంది. పుతిన్‌కు రాష్ట్రపతి ఇస్తున్న విందుకోసం ఖర్గే, రాహుల్‌కు అహ్వానం అందలేదని కాంగ్రెస్ వర్గాలు ధ్రువీకరించాయి. కీలక దౌత్య ప్రముఖులు హాజరయ్యే కార్యక్రమంలో తమ నేతలకు ఆహ్వానం లేకపోవడంపై ఆ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై శశిథరూర్ స్పందిస్తూ, తనకు అందిన ఆహ్వానాన్ని గౌరవిస్తానని, ఏ ప్రాతిపదికపై

మిగతా 2వ పేజీలో..

## హిల్ట్‌పై హైకోర్టులో దావా!

- విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

**హైదరాబాద్ :** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని

మిగతా 2వ పేజీలో..

## దేవాలయాల డబ్బు సహకార బ్యాంకుల కోసమా



- డిపాజిట్లను వెంటనే వాపస్ చేయాలన్న సుప్రీం
- కేరళ ఆలయ కేసులో ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు

2లో..



### పోటీ పరీక్షలకు సిద్ధం కండి

- త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం
- రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు
- నిరుద్యోగులకు సిఎం రేవంత్ సూచన

నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు.

2లో..



## రాష్ట్రం కోసం ఢిల్లీకి పోత!

- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా
- నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది.. కొట్లాడే దమ్ముంది
- నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

**వరంగల్- నీలగిరివార్త :** ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది.. వయసుంది...

మిగతా 2వ పేజీలో..

## అడిషనల్ కలెక్టర్ కక్కుర్తి!

- ఎసిబికి చిక్కిన లంచగొండి హన్మకొండ అడిషనల్ కలెక్టర్
- 60వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత

2లో..



## కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య

**గజ్వేల్- నీలగిరివార్త :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు



అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** సాయిఈశ్వర్ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17



శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని

మిగతా 2వ పేజీలో..

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్తుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త:** తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లో



నూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహ ప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేద లకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామన్నారు త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామన్నారు. ఓఆర్ఆర్‌కు

మిగతా 2వ పేజీలో..



2లో..

## పాన్ మసాలా తయారీపై సెస్సు

- బిల్లును ఆమోదించిన లోక్‌సభ



## సీఎం నిర్ణయంపైనే రాజీనామా ఆధారం

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం వ్యాఖ్యలు

2లో..

# బాబు గారు.. రండి!

- గ్లోబల్ సమ్మిట్‌కు టి.సర్కార్ పిలుపు
- మంత్రి కోమటిరెడ్డితో పంపిన ఆహ్వానం

**అమరావతి- నీలగిరివార్త :** చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమ



టిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం

మిగతా 2వ పేజీలో..

# పాన్ మసాలా తయారీపై సెస్సు

**బిల్లును ఆమోదించిన లోక్‌సభ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ శుక్రవారం ఆమోదం తెలిపింది. గురువారం ఈ బిల్లును లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నారు. 'హెల్త్ సెక్యూ రిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు, 2025'పై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని వెల్లడించారు. అనంతరం ఈ బిల్లు మజూవాణి ఓటుతో లోక్‌సభలో ఆమోదం పొందింది. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు యూనిట్లకు ఈ సెస్సు విధిస్తారు.

# కారులో తరలిస్తున్న నగదు పట్టివేత

**ఛేజ్ చేసి కారులో 4కోట్లు స్వాధీనం**

**హైదరాబాద్- నీలగిరివార్త :** కారులో తరలిస్తున్న హవాలా డబ్బును పోలీసులు ఛేజ్ చేసి పట్టుకున్నారు. నగరంలోని శామీర్‌పేటలో కారులో భారీగా హవాలా నగదు లభ్యమైంది. టైర్లు, సీట్ల కింద రూ.4 కోట్ల నగదును పోలీసులు గుర్తించారు. హవాలా మార్గంలో తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. హవాలా డబ్బు కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. ఇవాళ ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

# దేవాలయాల డబ్బు సహకార బ్యాంకుల కోసమా

**డిపాజిట్లను వెంటనే వాపస్ చేయాలన్న సుప్రీం**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఆలయాలకు చెందిన డబ్బును ఇతరత్రా పనులకు వినియోగించరాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేరళలో ఓ ఆలయానికి చెందిన సొమ్మును వాపస్ చేయడంలో కో ఆపరేటివ్ బ్యాంకులు తాత్సారం చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.

# ఏసిబికి చిక్కిన అడిషనల్ కలెక్టర్

**60వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హన్మకొండ- నీలగిరివార్త :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు. రూ. 60 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. హనుమకొండ అదనపు కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన రూ.60 వేలు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. విద్యాశాఖ వ్యవహారానికి సంబంధించి ఈ లంచం తీసుకున్నట్లు సమాచారం. వెంకట్ రెడ్డితో పాటు మరో ఉద్యోగిని కూడా ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఇంకా హనుమకొండ కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. హనుమకొండ కలెక్టరేట్ లో రైడ్స్ చేసిన ఏసీబీ అధికారులు.. ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్ చేసేందుకు సంస్థ యాజమన్యం నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. వెంకట్ రెడ్డి ప్రస్తుత హనుమకొండ డీఈవోగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్ కోసం లంచం డిమాండ్ చేసి రూ. 60 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సుమారు వంద కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారు. అక్రమాస్తుల కేసులో ఏసీబీ ఆయనపై పలు కేసులు నమోదు చేశారు ఏసీబీ అధికారులు. లంచం తీసుకునే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం నిర్ణయంపైనే రాజీనామా ఆధారం

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం వ్యాఖ్యలు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాజీనామాపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజీనామా అంశాన్ని సీఎం నిర్ణయంతో ముడిపెట్టాడు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే రాజీనామా చేయమని వెనకాడనన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ.1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తానని అన్నారు. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుందని దానం నాగేందర్ అన్నారు.

# మరో బాలుడిపై వీధికుక్క దాడి

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్‌లో మరో బాలుడిపై వీధి కుక్కలు దాడికి తెగబడ్డాయి. యూసుఫ్‌గూడ పరిధిలోని శ్రీలక్ష్మీనరసింహ నగర్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మాన్విత్ నందన్ అనే రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడికి దిగింది. చిన్నారి చేతిని కరిచే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న బాలుడి తాత అప్రమత్తమై కర్రతో కొట్టడంతో వీధికుక్క అక్కడి నుంచి వెళ్లిపోయింది. అనంతరం గాయాలపాలైన బాలుడిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, వీధికుక్కల విజృంభణపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో వీధి కుక్కల దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

# పోటీపరీక్షలకు సిద్ధం కండి

- త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం
- రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు
- నిరుద్యోగులకు సిఎం రేవంత్ కీలక సూచన



**వరంగల్- నీలగిరివార్త :** నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం వృథా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్ పర్యటనకు వస్తే స్ఫూర్తి కలుగుతుందన్నారు. పోరాట యోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని.. కానీ గత పాలకులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నరు.. కార్లు కొన్నారు.. పదేండ్లు పాలించిన వాళ్లే ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు పదేండ్లలో ఏమీ రాలేదన్నారు. వరి వేస్తే ఉరి అని ఆనాడు కేసీఆర్ అన్నారు.. కానీ మేం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దుక్కిదున్నే ప్రతి రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని.. ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితం గడీలను కూల్చి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. పదేండ్లు దోచుకున్న వారి గడీలకు కరెంటు పీకేశామన్నారు. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు స్టార్ట్ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు మమునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తి అవుతుందని చెప్పారు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించాడా అని ప్రశ్నించారు. విదేశాలలో చదువుకున్నామని పొడుగుపొడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలనే సోయి ఎందుకు లేదని నిలదీశారు.

# ఒక్క సారీ.. వదిలేయండి!

మొదటిపేజీ తరువాయి..

కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకో ర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభు త్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవ డం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు ÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి..



చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# రాష్ట్రం కోసం ఢిల్లీకి పోత!

మొదటిపేజీ తరువాయి..



విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు.

# హిల్ట్‌పై హైకోర్టులో దావా!

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

మొదటిపేజీ తరువాయి..

అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

# పుతిన్‌కు రాష్ట్రపతి విందు

మొదటిపేజీ తరువాయి..

విపక్ష నేతను ఆహ్వానించలేదో తనకు తెలియదని అన్నారు. కాగా, శశిథరూర్‌కు దౌత్య వవహారాల్లో అనుభవం ఉన్నందున ఆయనను ఆహ్వానితుల జాబితాలో చేర్చి ఉండొచ్చని చెబుతున్నారు. అయితే శశిథరూర్ గతంలో ఐక్యరాజ్యసమితి అండర్ సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించడం, రష్యా అధికారులతో అనుబంధం కారణంగా ఆయనను విందుకు ఆహ్వానించి ఉండొచ్చని తెలుస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ దేశాలకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వెళ్లిన ఎంపీల బృందంలో థరూర్ కూడా ఉన్నారు. ఇటీవల కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ఆయన వ్యాఖ్యలు చేస్తుండడంతో సొంత పార్టీ నుంచి విమర్శలు వస్తున్నాయి. అయితే, గతంలో ఐక్యరాజ్యసమితిలో దౌత్యవేత్తగా విధులు నిర్వర్తించిన థరూర్‌కు రష్యా అధికారులతో అనుబంధం ఉండడంతోనే ఈ విందుకు ఆహ్వానం అంది ఉండవచ్చని తెలుస్తోంది.

# ప్రతి పేదవాడికి ఇల్లు

మొదటిపేజీ తరువాయి..

ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు.

# బాబు గారు.. రండి!

మొదటిపేజీ తరువాయి..

కొనసా గాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృ ద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మం త్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలం గాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్ర బాబు నివాసంలో మంత్రి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త
మన కోసం మన వార్త

03

శనివారం
06.12.2025


## కారులో రూ.4కోట హవాలా నగదు డిక్కీటైరు,
# సీట్ల కింద డబ్బుకట్టలు

**శామీర్‌పేటలో పుష్ప 2 సినిమా తరహాలో తరలింపు**

**సినిమాఫక్కీలో ఛేజ్ చేసి పట్టుకున్న బోయినపల్లి పోలీసులు**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

శామీర్‌పేటలో కారులో రూ.4కోట్ల హవాలా నగదు తరలిస్తుండగా బోయినపల్లి పోలీసులు సినీ ఫక్కీలో ఛేజ్ చేసి ముఠాను అదుపులోకి తీసుకున్నారు.అక్రమ నగదును తరలిస్తున్న ముఠా పోలీసుల అదుపులోకిపుష్ప 2 సినిమా తరహాలో కారులో రూ.4కోట్ల హవాలా నగదును తరలిస్తుండగా పోలీసులు పట్టుకొన్న ఘటన వైరల్ గా మారింది.

## సీఎం రేవంత్ రెడ్డి మోసానికి
# నిండు ప్రాణం బలైంది

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన**

**- రిజర్వేషన్ల పై హామీకి కాంగ్రెస్ తూట్లు పొడవడం వల్లే ఈశ్వర్ ఆత్మహత్య - బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియాకు డిమాండ్!**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణ మైన మోసానికి శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్ని కల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా మన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూ ట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నా డని తెలి పారు.




# నేటితో ముగియనున్న మూడవ దశ నామినేషన్ గడువు

- ఏ జిల్లాలో ఎంతమంది సర్పంచ్ లు ఏకగ్రీవమన్న ఉత్కంఠ?
- ఏఏ జిల్లాలలో ఎన్ని ఏకగ్రీవమైన వార్డులు అత్యధికం?అత్యల్పం?
- వార్డులన్నీ ఏకగ్రీవమైన పక్షంలో- ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ



చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ రాష్ట్రంలో నేటితో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ నామినేషన్ ప్రక్రియ ముగియనుంది. తొలి విడుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 4వేల 2 వందల 36 సర్పంచ్ స్థానాలకు 395 ఏకగ్రీవం అయ్యాయి.అత్యధికముగా వికారాబాద్ జిల్లాలో 39 స్థానాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో 26 గ్రామాలు ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎనుకున్నారు. కాగా మొదటి ద?శ పోలింగ్ ఈ నెల 11న జరగనున్నాయి.

**ఏ జిల్లాలో ఎంతమంది సర్పంచ్ లు ఏకగ్రీవమన్న ఉత్కంఠ?**

వికారాబాద్ జిల్లాలో అత్యధికంగా 39 సర్పంచ్‌లు పోటీ లేకుండా ఎన్నిక కాగా, ఆ తర్వాత జాబితాలో వరుసగా ఆదిలాబాద్ జిల్లాలో 166 సర్పంచ్ పదవులకు ఎన్నికలు నోటిఫై చేయగా 33 చోట్ల ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. నిజామాబాద్ జిల్లాలో 184 స్థానాలకు 29, నల్లగొండ జిల్లాలో 318 స్థానాలకు 22, యాదాద్రి భువనగిరి జిల్లాలో 153 సర్పంచ్‌లకు 16, సిద్దిపేటలో 163 స్థానాలు 16, నిర్మల్‌లో 136 స్థానాలకు 16, మెదక్ జిల్లాలో 160 స్థానాలకు 16 చోట్ల ఏకగ్రీవం అయ్యాయి.

## రాష్ట్ర అభివృద్ధికోసరంఎవరినైనా కలుస్తా!
# ఢిల్లీతోనైనాపోరాడుతా!



**- ఉమ్మడి వరంగల్ జిల్లాలోఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి- ప్రజాపాలన-ప్రజావిజయోత్సవాలు కార్యక్రమాల్లోపాల్గొన్న సీఎం - తెలంగాణఅభివృద్ధికోసంనిధులు సుకొస్తా!అడగాడనికివెనుకాడను.-ఎంతదూరమైనా వెళ్లే ఓపిక, వయస్సుతనకు ఉన్నాయి**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా!ఎవరితోనైనా కొట్లాడుతా! ఢిల్లీనైనా ఢీ కొడుతా! నిధులు తీసుకొస్తా! అడగాడనికి వెనుకాడను.రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. రాష్ట్రానికి కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రి గా నా బాధ్యత. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుంది.

# తిరిగిబీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని

**- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక ప్రకటన**

-కొత్త సర్పంచులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ
-కష్టకాలంలో ప్రజలు కూడా కొంత సంయమనం పాటించాలని కోరారు.
-ఎవరో ఏదో చేస్తారని భావించి ఆగం కావద్దు
-తాను దార్శనికతతోచేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శం
-మర్యాదపూర్వకంగాకల్సిఆశీర్వాదం తీసుకున్న కొత్త సర్పంచులు



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

వచ్చేది మన ప్రభుత్వమేనని అన్నారు. అన్ని కాలాలుమనకు కలసి రావని, కొన్నిసార్లు కష్టాలు వస్తాయని వాటికి వెరవకూడదని కేసీఆర్ నేతలతో చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సాపురం గ్రామ సర్పంచ్, ఆ రెండు గ్రామాల ప్రజలతో ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో సమావేశమయ్యారు.

## కేసీఆర్ సంచలన నిర్ణయం
# అందుకే ఆయన అలా?

**- ఆయన ఎందుకిలా చేస్తున్నారన్న ప్రశ్నలు అందరి మదిలో? - కుటుంబంలో సమస్యలు కూడా ఆయన్ని ఇబ్బంది పెడుతున్నాయా? - సరైన సమయంలో బయటకొస్తారని పార్టీ శ్రేణులలో చర్చ?**



చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణా జాతిపిత అంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు కితాబు ఇస్తాయి. వారు అన్నారని కాదు కానీ మలి విడత తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ఎంతో వ్యూహాత్మకంగా చేశారు.తెలంగాణా రాష్ట్రాన్ని సాధించారు. ఆ మీదట రెండు సార్లు పార్టీని అధికారంలోకి తెచ్చారు. 2023 లో మూడవసారి గెలిస్తే తెలుగు నేల మీద వరసగా విజయం సాధించిన హ్యాట్రిక్ సీఎం గా రికార్డు క్రియేట్ చేయాలని అనుకున్నారు. కానీ జనాలు మాత్రం అనూహ్యమైన తీర్పు ఇచ్చారు. దాంతో గత రెండేళ్ళుగా కేసీఆర్ జన క్షేత్రానికి దూరంగా ఉంటూ వస్తున్నారు.

## భానురులో పెద్దాయన శ్రీశైలం ను
# గెలిపించుకుందాం!

**- ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్న భానూరు గ్రామ ఓటర్లు**



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ గ్రామాల అభివృద్ధిల కై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి నెలకొన్నది. ఈ నెల 11న పటాన్ చెరువు మండల భానురు గ్రామ సర్పంచ్ ఎన్నికలు జరుగు తున్నాయి.భానురు 7వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న గ్రామ పెద్ద అయిన పుప్పాలగూడెం శ్రీశైలం మాట్లాడుతూ తనను 7వ వార్డు మెంబర్ గా గెలిపించి, గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యుని చేయమని 7వ వార్డు ఓటర్ మహాశయులను కోరారు.

# నేటితో ముగియనున్న మూడవ దశ నామినేషన్ గడువు

(తరువాయి)

జోగులాంబ గద్వాల జిల్లాలో 106 సర్పంచ్ స్థానాలకు 15, భద్రాద్రి కొత్తగూడెంలో 159 స్థానాలకు 14, నాగర్ కర్నూల్‌లో 151 స్థానాలకు 14, నారాయణపేట జిల్లాలో 67 పంచాయతీలకు 14, వరంగల్ జిల్లాలో 91 స్థానాలకు 11, కామారెడ్డిలో 167 స్థానాలకు 11, జనగామలో 110 స్థానాలకు 10 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి.రాజన్న సిరిసిల్లలో 85 సర్పంచ్‌లకు 9, ములుగు జిల్లాలో 48 స్థానాలకు 9, మహబూబాబాద్‌లో 155 స్థానాలకు 9, జయశంకర్ భూపాలపల్లిలో 82 స్థానాలకు 9, సంగారెడ్డి జిల్లాలో 136 స్థానాలకు 7, సూర్యాపేట జిల్లాలో 159 సర్పంచ్‌లకు 7, కొమురంభీం జిల్లాలో 114 స్థానాలకు 7, మంచిర్యాల జిల్లాలో 90 స్థానాలకు 6, రంగారెడ్డి జిల్లాలో 174 స్థానాలకు 6చోట్ల, వనపర్తిలో 87 సర్పంచ్‌లకు 5, హనుమకొండ జిల్లాలో 69 స్థానాలకు 4, జగిత్యాలలో 122 స్థానాలకు 4, పెద్దపల్లిలో 99 స్థానాలకు 4, కరీంనగర్ జిల్లాలో 92 సర్పంచ్‌లకు 3 స్థానాల్లో పోటీలేకుండా ఎన్నికయ్యారు.

**ఏఏ జిల్లాలలో ఎన్ని ఏకగ్రీవమైన వార్డులు అత్యధికం?అత్యల్పం?**

ఆదిలాబాద్‌లో అత్యధికంగా 953 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఆ తర్వాత వికారాబాద్ జిల్లాలో 2,198 వార్డులకు 652 మంది పోటీ లేకుండా గెలిచారు. ఇక వరుసగా చూస్తే నిజామాబాద్ జిల్లాలో 1,642 వార్డులకు 575, నిర్మల్ జిల్లాలో 1,072 వార్డులకు 471 మంది, కామారెడ్డిలో 1,520 వార్డులకు 433 మంది, నల్లగొండ జిల్లాలో 2,870 వార్డుసభ్యులకు 375 మంది, జగిత్యాల జిల్లాలో 1,172 వార్డులకు 349, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,436 వార్డులకు 336, మెదక్‌లో 1,402 వార్డులకు 332 మంది చోట్ల పోటీ లేకుండా ఎన్నికయ్యారు.ఖమ్మం జిల్లాలో 1,740 వార్డులకు 323 మంది, కరీంనగర్ జిల్లాలో 866 స్థానాలకు 276, మంచిర్యాలలో 816 వార్డులకు 268, మహబూబాబాద్‌లో 1,338 స్థానాలకు 266, మహబూబ్‌నగర్ జిల్లాలో 1,188 వార్డులకు 264, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,286 వార్డులకు 243, జనగామలో 1,024 వార్డులకు 228, రాజన్న సిరిసిల్లలో 748 వార్డులకు 227, సిద్దిపేట జిల్లాలో 1,432 వార్డులకు గాను 224, వరంగల్‌లో 800 స్థానాలకు 215 చోట్ల, పెద్దపల్లి జిల్లాలో 896 వార్డులకు 211 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నారాయణపేట జిల్లాలో 572 వార్డులకు 210, నాగర్‌కర్నూల్‌లో 1326 వార్డులకు 208, సూర్యాపేటలో 1,442 వార్డులకు 198, రంగారెడ్డిలో 1530 వార్డులకు 190, హనుమకొండ జిల్లాలో 658 వార్డులకు 153, జయశంకర్ భూపాలపల్లిలో 712 స్థానాలకు 151, ములుగులో 420 వార్డులకు 128, సంగారెడ్డి జిల్లాలో 1,246 వార్డులకు 113, వనపర్తి జిల్లాలో 780 వార్డులకు 104, జోగులాంబ గద్వాలలో 974 వార్డులకు 79 చోట్ల పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

**వార్డులన్నీ ఏకగ్రీవమైన పక్షంలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ**

ఏదైనా గ్రామపంచాయతీలోని వార్డులన్నీ ఏకగ్రీవమైన పక్షంలో పోటీచేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన రోజునే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు, డీపీఓలు, ఎంపీడీఓలకు ఎస్ ఈసీ సూచించింది. దీనికి సంబంధించి ముందుగా జిల్లా కలెక్టర్ల నుంచి నిరభ్యంతర సర్టిఫికెట్ తీసుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీచేయాలని తెలిపింది. కొన్ని గ్రామపంచాయతీ ల్లో ఒకటి, రెండు వార్డుల్లో ఎన్నికలు జరగాల్సి ఉంటే, ఆ ఎన్నిక పూర్తయ్యాక ఓట్లు లెక్కించాక ఉప సర్పంచ్ ఎన్నికను చేపట్టాలని పేర్కొంది.

# తిరిగిబీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక ప్రకటన

(తరువాయి)

**ఎవరో ఏదో చేస్తాఎవరోరని భావించి ఆగం కావద్దు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో ఏదో చేస్తారని భావించి ఆగం కావద్దని కేసీఆర్ అన్నారు. తెలంగాణ పల్లెలకు మంచిరోజులు వస్తాయని, అప్పటి వరకూ ప్రజలు అధైర్య పడవద్దని కేసీఆర్ తెలిపారు. గ్రామాభివృద్ధికి కమిటీలు వేసుకుని పల్లెలు బాగుపడేందుకు ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకోవాలని కేసీఆర్ ఈ సమావేశంలో తెలిపారు. వచ్చేది మన ప్రభుత్వమేనని అన్నారు.

**గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో గ్రామాలు స్వయంసమృద్ధి**

గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నూతన తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెంది స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.దళిత, గిరిజన, బహుజన మహిళా వర్గాలకు కుల వృత్తులకు, గ్రామీణాభివృద్ధికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, అమలుచేసిన పథకాలు, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం, తెలంగాణ పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటును అందించాయని పేర్కొన్నారు. తాను దార్శనికతతో సీఎంగా చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని, ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి, గ్రామస్థుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను వారిని కేసీఆర్ శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచారు.

# కేసీఆర్ సంచలన నిర్ణయం.అందుకే ఆయన అలా?

(తరువాయి)

**ఆయన ఎందుకిలా చేస్తున్నారన్న ప్రశ్నలు అందరి మదిలో?**

కేసీఆర్ ఓటమి తర్వాత పెద్దగా బయటకు వచ్చినది లేదు, అంతే కాదు ఆయన ఫాం హౌస్ కే పరిమితం అయిపోయారు. ఈ మధ్యలో ఉప ఎన్నికలు జరిగాయి. అలాగే ఇపుడు లోకల్ బాడీ ఎన్నికలకు తెర లేచింది. అయినా సరే కేసీఆర్ పార్టీ సమావేశాలను నిర్వహించడం లేదు, పార్టీ నేతలతో భేటీలు వేయడం లేదు, ఒక విధంగా ఆయన విశ్రాంతిని తీసుకుంటున్నారనే అంటున్నారు. అయితే కేసీఆర్ ఎందుకు ఇలా చేస్తున్నారు అన్న ప్రశ్నలు అయితే అందరి మదిని తొలిచేస్తున్నాయి.

**సరైన సమయంలో బయటకొస్తారని పార్టీ శ్రేణులలో చర్చ?**

కేసీఆర్ ఈ విధంగా వ్యవహరించడం వెనక ఒక వ్యూహం ఉంది అని అంటున్నారు. తన కుమారుడు కేటీఆర్ ని వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. అదే విధంగా పార్టీలో మేనల్లుడు హరీష్ రావుని కీలకంగా ఉంచారు. దాంతో ఈ ఇద్దరే పార్టీని ముందుకు తీసుకుని వెళ్ళాలని కేసీఆర్ భావిస్తున్నారు అని అంటున్నారు. అదే సమయంలో ప్రతిపక్షంలో ఉంటేనే నాయకత్వం సత్తా తెలుస్తుందని కూడా ఆయన విశ్వసిస్తున్నారు. అలాగని కేసీఆర్ కాడే వదిలేసినట్లు కాదని సరైన సమయంలో ఆయన బయటకు వస్తారు అని అంటున్నారు.

**కుటుంబంలో సమస్యలు కూడా ఆయన్ని ఇబ్బంది పెడుతున్నాయా?**

అయితే మరో వైపు వినిపిస్తున్న వార్తలు ఏంటి అంటే కుటుంబంలో సమస్యలు కూడా ఆయనను ఇబ్బంది పెడుతున్నాయని అంటున్నారు. కుమార్తె కవిత బీఆర్ఎస్ నుంచి దూరం కావడం మీద ఆయన మథనం చెందుతున్నారు అన్న వారూ ఉన్నారు. ఓటమి తరువాత ఎన్నో జరుగుతాయి కానీ ఈ విధంగా పార్టీలో కీలక నేతలు వెళ్తే ఓకే కానీ సొంత కుటుంబమే ఎదురు రావడం అసలు ఊహించని పరిణామంగానే చెబుతున్నారు. వీటి సంగతి పక్కన పెడితే కేసీఆర్ అసలు ఎన్నికల సమయానికే జనంలోకి వస్తారు అని అంటున్నారు. దానికి ఇంకా మూడేళ్ళ సమయం ఉంది. అంతవరకూ ఆయన ఫాంహౌస్ కే పరిమితం అవుతారని కేటీఆర్ పార్టీని నడిపిస్తారని అంటున్నారు ఇపుడు తెలంగాణాలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి, రానున్న రోజులలో మండలాలు జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీలు కార్పోరేషన్లకు ఎన్నికలు ఉన్నాయి. వీటిలో బీఆర్ఎస్ జెండా ఎగవేయించే బాధ్యత అయితే కేటీఆర్ మీద ఉంది. ఆ విధంగా ఆయన నాయకత్వం గట్టి పరచుకోవాల్సి ఉంది. అదే విధంగా అసెంబ్లీలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ధీటుగా ఎదుర్కోవాలని అంటున్నారు. చూడాలి మరి కేసీఆర్ ఈ వైఖరి వెనక ఉన్న చాణక్య వ్యూహం ఏమిటో ఏ రకమైన అలితం ఇస్తుందో అన్నది.

# కారులో రూ.4కోట్ల హవాలా నగదు డిక్కీ,టైరు,సీట్ల కింద డబ్బుకట్టలు

(తరువాయి)

శామీర్‌పేటలో ఓ కారులో భారీగా హవాలా నగదు తరలిస్తున్నారన్న సమాచారంతో బోయినపల్లి పోలీసులు కారును పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. అయితే ముఠా సభ్యులు పారిపోయే ప్రయత్నించటంతో శామీర్‌పేటలో పుష్ప 2 సినిమా తరహాలో కారు డిక్కీ, టైరు, సీట్ల కింద డబ్బు కట్టలు దాచి తరలిస్తున్నట్లుగా గుర్తించారు. మొత్తం రూ.4 కోట్ల హవాలా నగదును పట్టుకున్నారు. అక్రమ నగదును తరలిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై పోలీసులు ఏడాదిగా నిఘా ఉంచినట్లుగా తెలిపారు.

# భానురులో పెద్దాయన శ్రీశైలం ను గెలిపించుకుందాం!

(తరువాయి)

గ్రామ అభివృద్ధిలో యువకుడి లాగా చురుకుగా పాలు పంచుకుంటానని అన్నారు.7వ వార్డు కే పరిమితం కాకుండా గ్రామంలోని అన్ని కుటుంబాల ప్రజలకు అందుబాటులో ఉంటానని, భానురు గ్రామ ప్రజలందరికీ సేవలు అందిస్తానని అన్నారు. పెద్దాయనగా తనకు మంచి పేరు ఉన్నదని కచ్చితంగా 7వ వార్ అభ్యర్థిగా గెలిచి, గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో నేను సైతం అంటూ ముందుకొచ్చిన గ్రామ పెద్ద పుప్పాలగూడెం శ్రీశైలంను గ్రామ 7వ వార్డు అభ్యర్థిగా గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గ్రామస్తులు,7వ వార్డు ఓటర్లు అనడం తోనే ఆయన గెలుపు ఖరారు అయిందని గ్రామస్తులు అంటున్నారు. బ్యాలెట్ పేపర్లో స్టూల్ గుర్తును తనకు కేటాయించారని అన్నారు. సీరియల్ నెంబర్ 3 చూసుకొని స్టూల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని 7వ వార్డు ఓటర్ మహాశయులను కోరారు. పోలింగ్ ఈనెల 11న ఉన్నదని ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ఉంటుందని 7వ వార్డుకు వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్న పుప్పాలగూడెం శ్రీశైలం అన్నారు.7వ వార్డు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని అత్యధిక ఓట్లు వేసి తనను గెలిపించాలని పుప్పాలగూడెం శ్రీశైలం 7వ వార్డు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధికోసరంఎవరినైనా కలుస్తా!ఢిల్లీతోనైనాపోరాడుతా!

(తరువాయి)

మీ ఆశీర్వాదం ఇలాగే ఉండాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి అన్నారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క – సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలో రూ. 532.24 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం.ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది.అభివృద్ధి పథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నాం. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూసేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం. హైదరాబాద్ తరహాలోనే వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్ పోర్టు పూర్తి చేస్తాం. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క – సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు,సోలార్ విద్యుత్ ప్లాంట్లు పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళాశక్తి బజార్, బస్సులకు యజమానులుగా ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి.రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోంది. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డులు ఉండగా, 3.10 కోట్ల మంది బిడ్డలకు సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రభుత్వంపై 13 వేల కోట్ల రూపాయల భారం అవుతున్నా పేదవారి ఆకలి తీర్చాలని, వారు కడుపునిండా భోజనం చేయాలని సన్నబియ్యం ఇస్తున్నాం. పేదవారి ఆత్మగౌరవం పెరగాలన్న లక్ష్యంతో వారికి ఇందిరమ్మ ఇండ్లు ఉండాలని, ఆర్థికంగా భారమైనప్పటికీ ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలయ్యాయి. అని సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి మోసానికి నిండు ప్రాణం బలైంది

(తరువాయి)

ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్ కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అండతో నే పెరికి చెరువు కబ్జాలు

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత- నాడు టిడిపి నేడు బిఆరెస్- రేపు ఏపార్టీలో ఉంటారో కూడా తెలియదు అంటూ ఎమ్మెల్యే వివేక్ పై వ్యాఖ్యలు-పెరికిచెరువు కాపాడటంలో హైడ్రా కమిషనర్ తో కలిసి ముందుంటా....**

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాజుల రామారం లో గల పెరికి చెరువును తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత పరిశీలించారు.60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువైన పరికి చెరువును పరిశీలించాం అని ఈ చెరువు 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయిందన్నారు.చుట్టు పక్కల వాళ్లు



చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారని కానీ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారన్నారు. దీనిలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయని ఆమె తెలిపారు.ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారు అని అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఎఫ్టీ ఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసే సిందని,హైడ్రా కమిషనర్ గారు కచ్చి తంగా దీనిపై చర్యలు తీసుకోవాలని సూ చించారు.ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి



బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలి యదని అన్నారు.ఆయన అండదండలతోనే చెరువు కబ్జా జరిగిందని అన్నారు.ఇప్పుడు నిర్మా ణంలో ఉన్న చాలా ఇళ్లు ఎఫ్టీఎల్ లోనే కడుతున్నారు. హైడ్రా కమిషనర్ వాటిని కూల్చేయాలన్నారు. పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చే స్తామని మెసేజ్ ఇవ్వాలని, పెరికి చెరువును హైడ్రా కమిషనర్ కాపాడాలని కోరుతున్నా మన్నారు.ఈ చుట్టు పక్కల అపార్ట్ మెంట్స్ ఉన్న ఉన్నాయి. వాటికి పార్క్ స్థలాన్ని రియల్ ఎస్టేట్ ఇవ్వాల్సి ఉంటుందని గతం లోమున్సిపల్ కు ఇవ్వాల్సిన గిఫ్ట్ డీడీని కూడా వాయిలేట్ చేస్తున్నారన్నారు.అయిన సరే మున్సిపల్ అధికారులు పట్టించు కోవ టం లేదన్నారు.రియల్ ఎస్టేట్ మాఫి యా తో ఎందుకు అంత అండర్ స్టాండింగ్ ఉం దో చెప్పాలని అధికారులను ప్రశ్నిం చారు. పెరికిచెరువు కాపాడటంలో నేను ముందుంటాను. హైడ్రా కమిషనర్ కూడా పరికి చెరువును కాపాడాలని కోరుతున్నా మన్నారు.

# దామెరలో 'కత్తెర' జోరు

**నీరాజనం పడుతున్న ఓటర్లు**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 05:**

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తు విపరీతమైన ఊపునందుకుంది సర్పంచ్ అభ్యర్థి మంకని పద్మ చేరాలు గ్రామంలో విస్తృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది కాలినడకన ప్రతి ఇంటిని సందర్శించిన పద్మ చేరాలకు గ్రామస్తులు నీరాజనం పలుకుతున్నారు అభ్యర్థి మంకని పద్మ చేరాలు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే టీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి కత్తెర గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబెట్టండి అని కోరారు గ్రామ అభివృద్ధికై గ్రామ రహదారుల అభివృద్ధి మురికివాడలు కాలువల పూర్తి శుద్ధీకరణ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యావ్యవస్థ గ్రామాన్ని సశ్యశ్యామలంగా మార్చే కార్యక్రమాలు ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలించాలని దానికోసం కృషి చేస్తానన్ని హామీలు ఇచ్చినారు ఒక్క అవకాశం ఇస్తే దామెరను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను అని పద్మ చేరాలు ఓటర్లను వేడుకున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి మాజీ అధ్యక్షులు భాపురావు రవీందర్ రెడ్డి శంకర్ మహిపాల్ రెడ్డి యువజన విభాగ అధ్యక్షుడు రాజు యాదవ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రచార వేడిని రెట్టింపు చేశారు.



# ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జీహెచ్ఎంసీ జంట సర్కిలైన కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయాలలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు మంజూరు కాగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో 3.50 కోట్ల రూపాయలు మంజూరవగా, జంట మున్సిపల్ సర్కిల్లో పరిధిలోని పలు కాలనీలలో చేపట్టవలసిన రోడ్డు నిర్మాణ పనులు, స్మశాన వాటికల అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మంజూరైన నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, స్మశానవాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి వంటి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గాజుల రామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ లు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# హరిహర సుతుడి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప దేవస్థానం 8వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హరిహర సుతుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతల దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ చింతల లక్ష్మీ దేవేందర్, కొంపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ ఆలయ కమిటీ సభ్యులు గంగల వెంకటేష్, సభ్యులు సతీష్, రఘు, రాకేష్, ధర్మ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**- అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన తాండూరు పట్టణం**

**తాండూరు,డిసెంబర్5 నీలగిరి వార్త:**

అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తాండూరు పట్టణం మారుమోగింది. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం తాండూరులోని ఆయన నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అత్యంత శాస్త్రోక్తంగా, నియమ నిష్ఠలతో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజకు వందలాదిగా అయ్యప్ప స్వాములు, భక్తులు తరలిరాగా.. స్వామి భజనలు, సంకీర్తనలు పలుకుతూ అక్కడి వాతావరణం కనులపండుగగా మారింది. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి గారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తాండూరు ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో శుభం చేకూరాలి, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలి అంటూ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆశా వర్కర్లు, ఏఎన్ఎం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత-షాపూర్ నగర్ యూపీహెచ్?సీని సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జాగృతి జనంబాటలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ యూపీహెచ్?సీని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. అనంతరం కవిత గారు మాట్లాడుతూ జనం బాటలో భాగంగా కుత్బుల్లాపూర్ లోని అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ ను ఇవ్వాళ పరిశీలించాంఅని అన్నారు25 ఏళ్లుగా ప్రతి ఎమ్మెల్యే ఇక్కడ వంద పడకల హాస్పిటల్ కడతామని హామీ ఇస్తున్నారని కానీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత టైమ్ పాస్ చేస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని కాదు. అన్ని పార్టీల నాయకులు కూడా ఇలాగే చేస్తున్నారన్నారు. ఇక ఆశా వర్కర్లు, ఏఎన్ఎం విషయంలో ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తోందని వారికి ఎగ్జామ్ పెట్టి కనీసం ఇప్పటి వరకు కూడా రిజల్ట్ ఇవ్వలేదన్నారు. అదే విధంగా గతంలో ఎప్పుడో రిక్రూట్ అయిన వాళ్లకు వాళ్ల సినియారిటీ ప్రకారం వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వం ను



డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏఎన్ఎంలకు సరైన సమయానికి జీతాలు ఇవ్వాలని ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ట్యాబ్ లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. అర్థ రాత్రి అని కూడా చూడకుండా వాళ్లను రిపోర్ట్ పెట్టాలని కోరుతున్నారన్నారు దీంతో వాళ్లు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అన్నారు.

# ఆదర్శ్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సి సి కెమెరాల కోసం 10,00000 మంజూరు

**- పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు , సీసీ కెమెరాల ఏర్పాటుకు 10,00,000/- పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో (ఎస్. డి ఎఫ్ నిధుల తో ) నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను ఆదర్శ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందచేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూఆదర్శ్ నగర్ కాలనీ లో అభివృద్ధి లో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు ఎస్ డి ఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము 10,00 ,000/- పది లక్షల రూపాయల ఎమ్మెల్యే (ఎస్ డి ఎఫ్ ఫండ్స్ ) నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదనలు పంపడం జరిగినది అని , నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, చిన్న చిన్న సమావేశాలు, సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు . శేరిలింగంపల్లి డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. సీసీ కెమెరాల ను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని , కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభి నందనీయం అని , సీసీ కెమెరా ల ఏర్పా టు కు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని ,శాంతి భద్రతలు కాపా డటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని ,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో



తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు , సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగినది అని గాంధీ తెలియచేశారు . మహిళల, ప్రజల రక్షణకు,దొంగతనాలు అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,24 గంటల పాటు, నిరంతరం పనిచేసే నిఘా నేత్రలను ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు,నేరాలు జరిగినపుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో మరియు కీలక సమయం లో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతాయి అని గాంధీ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ కాలనీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు 10 లక్షల రూపాయలు నిధుల మంజూరి కి సహాకరించిన పి ఎ సి చైర్మన్ గాంధీ కి కాలనీ వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, జి. వి రావు, తంబీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ సాయి చారి ఆత్మహత్య కీ నిరసనగా తీన్మార్ మల్లన్న, ఒట్టి జానయ్య, హరిశంకర్ ల ఆధ్వర్యంలో బీసీ ధర్నా



**పాల్గొన్న బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

బీసీల కి 42 శాతం రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తు బీసీలను మోసం చేస్తున్నారని ఆవేదన చెందిన ఈశ్వర్ సాయి చారి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని బీసీ ఉద్యమానికి ప్రాణాన్ని కూడా బలి ఇస్తానని చివరి కి ఆత్మహుతి చేసుకోవడం జరిగింది. ప్రాణం పోతుందనీ తెలిసి సాయి ఈశ్వర చారి తన ప్రాణా త్యాగం తో బిసి ఉద్యమానికి అంకితం చేశారు . న్యాయం కోసం అమరత్వం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న ఒట్టే జానయ్య, హరి శంకర్ గౌడ్ ల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారీ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింగ్ యాదవ్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మహిళా కార్యకర్తలు ప్రశాంత్ కార్యకర్తలు నాయకులు పాల్గొని పాల్గొని కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయడం జరిగింది. జై బీసీ బీసీల ఐక్యత వర్ధిల్లాలి బీసీల ద్రోహులుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ అనేక నినాదాలతో గాంధీ ఆసుపత్రి నినాదాలతో మారి మోగిపో యింది మూడు గంటల పాటు ధర్నా చేస్తూ పోలీసు జులుం నశించాలి బీసీ ద్రోహుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ మాకు సామాజిక న్యాయం జరిగే పోరాడుతామని అందరూ నాయకులు ప్రసంగించడం జరిగింది. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని పోరాటం చేద్దాం మన న్యాయమైన కోరికలను సాధించే వరకు ఉద్యమం చేద్దామని పిలుపు నిచ్చారు బీసీ రాష్ట్ర ఐక్య అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీలందరూ ఏకం కావాలని ఐకమత్యంతో మనం అన్ని సాధించుకుందామని చెప్పడం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యం



బహుజన రాజ్యం బీసీ రాజ్యం వచ్చేవరకు విప్లవ రూపంలో పోరాడుదాం అని రామచంద్ర యాదవ్ బీసీ ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది . విద్య వైద్యం, రాజకీయ అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని ఈ పోరాటంలో నాయకులు కార్యకర్తలు మేధావులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పోరాటంలో పాల్గొనాలని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు బీసీల ఐక్యత వర్ధిల్లాలి జేబీసీ నినాదాలతో గాంధీ ఆసుపత్రి ప్రాంగణం దద్దరిల్లింది బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగడమే లక్ష్యం అధికారమే అంతిమ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరి కృష్ణ చారి,తీన్మార్ మల్లన్న, ఒట్టే జానయ్య, హరి శంకర్ గౌడ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, విజయలక్ష్మి మహిళలు నాయకులు చాలామంది పాల్గొని ఈ ధర్నా కార్యక్రమాన్ని పోలీసు అరెస్ట మధ్యన విరమించడం జరిగింది. పోలీసులు నశించాలి అరెస్టులతో ఉద్యమం ఆగదని కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్తామని బీసీలు నినదించడం జరిగింది ఈ పోరాటం ఇంతటితో ఆగేది లేదని బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజల్లారా ప్రతి ఒక్కరూ పోరాటంలో పాల్గొనండి అని ప్రత్యేకంగా పిలుపునివ్వడం జరిగింది.

# భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తథ్యం: ఆలే శ్యామ్ కుమార్..

**కొండాపూర్ రాజరాజేశ్వరనగర్ లో ఆయు-వృద్ధి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభోత్సవం..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హోమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ఠ రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశ లోనే ఆయుర్వేదం, హోమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్ బి ఐ రీటైర్డ్ ఏ జి ఎం బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హోమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వి. ఎన్. జీవితం స్ఫూర్తిదాయకం - జిల్లా సమగ్ర అభివృద్ధిలో విఎన్ పాత్ర మరువలేనిది

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు - నాగార్జున రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన మల్లు వెంకట నరసింహారెడ్డి (వి ఎన్) జీవితం స్ఫూర్తిదాయకం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో వియన్ 21 వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో వి. ఎన్. పాత్ర మరువలేనిది అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన కడదాకా కమ్యూనిస్టు పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మహా నాయకుడు విఎన్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకమంది కార్యకర్తలను తయారుచేసి వారిని నాయకత్వం లోకి తీసుకు వచ్చిన గొప్ప నాయకుడు విఎన్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చీలికలు వచ్చినప్పుడు మొక్కవోని ధైర్యంతో పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మహా నాయకుడు విఎన్ అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వి ఎన్ చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. నలగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టాలని అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా నాగార్జున సాగర్ డ్యాం నిర్మాణం జరిగిందన్నారు. బీబీనగర్ నుండి నడికుడి వరకు రైలు మార్గం నడపాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఏడు దశాబ్దాల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు వి ఎన్ అన్నారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిడా రంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు విఎన్ అన్నారు. పదవుల కోసం ఏనాడు పాపులాడకుండా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సిపిఎం పార్టీ బలమైన పార్టీగా తీర్చిదిద్దడంలో విఎన్ విశేష కృషి చేశారని అన్నారు. నేటికీ నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు నాయకులుగా ఉన్న వారంతా విఎన్ శిష్యులేనని అన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు రాష్ట్ర అధ్యక్షులుగా, పనిచేశారని రాష్ట్రంలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వేలాది మంది ప్రజలను కదిలించి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు విఎన్ అన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా చాలాకాలం పని చేశారని ఆయన ఆశయాన్ని నేటి యువత ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మేకన బోయిన శేఖర్ , వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, కొప్పుల రజిత, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ 2 టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, సిపిఎం సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు చిన్న పంగి నరసయ్య, మేకన బోయిన సైదమ్మ, ఎం రాంబాబు, బ త్తుల వెంకన్న, యాతకుల వెంకన్న, సాన బోయిన ఉపేందర్, ఉయ్యాల నగేష్, కంచు గట్ల శ్రీనివాస్, ముక్కెర్ల వెంకన్న, కామల్ల లింగయ్య, ఒట్టే ఎర్రయ్య, సత్యం,యాతాకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి నిత్య అన్నదాన సత్రం తిరుపతి కోశాధికారిగా శిరందాసు కృష్ణయ్య ఎన్నిక

- ధర్మకర్త నుండి కోశాధికారిగా ఎన్నిక
- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా
- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా
- అంచలంచలుగా ఎదిగిన శిరందాసు కృష్ణయ్య

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పద్మశాలి ముద్దుబిడ్డ శిరందాసు కృష్ణయ్య పద్మశాలి నిత్య అన్నదాన సత్రం తిరుపతి కోశాధికారిగా తిరుపతిలో జరిగిన ధర్మకర్తల సమావేశంలో శుక్రవారం ఏకగ్రీవంగా నియమితులైనారు. పద్మశాలి నిత్య అన్నదాన సత్రం ధర్మకర్తగా 4 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందిస్తూ నేడు కోశాధికారిగా నియమితులైనారు. 2006లో ఆయన దేవరకొండ ఎంపీటీసీగా, అటు నుండి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా జోన్ చైర్మన్ గా, రైతుబంధు అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా, దేవరకొండ గ్రంథాలయ అధ్యక్షులుగా, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ధర్మకర్త నుండి నేడు కోశాధికారిగా ఎన్నికైనారు. అంచలంచలుగా ఎదుగుతూ నేడు పద్మశాలి నిత్య అన్నదాన సత్రం తిరుపతి కోశాధికారిగా ఎన్నిక కావడం పట్ల గౌరవనీయులు అఖిలభారత నిత్య అన్నదాన సత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ శిరందాసు కృష్ణయ్యకు హృద యపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి నిత్య అన్నదానాల సత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ కు పద్మశాలి సంఘ నాయకులకు ధర్మకర్తల కమిటీకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి అన్నదాన సత్రం తిరుపతి అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.

# తుది శ్వాస వరకు దామన్న చూపిన బాటలోనే పయనిస్తాం

- అవకాశం వస్తే భాస్కర్ ను జెడ్పి చైర్మన్ ను చేస్తాం
- బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు. మాట్లాడుతూ గత 40 యేళ్ళుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రివర్యులు దివంగత నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అనుచరుడిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేయడంతో పాటు భాస్కర్ నివాసంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పోతు భాస్కర్ నేను ఒకే మనస్తత్వంతో ముందుకు పోతున్నామన్నారు. దామన్న నాయకత్వంలో నాటి నుంచి నేటి వరకు రక్తం పంచుకొని పుట్టకున్న రక్తమిచ్చే సోదరులెక్క దామన్నతో తుది శ్వాస వరకు దామన్న నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలకు అండగా ఉంటూ ఏ పదవి ఆశించకుండా దామన్న శ్రేయస్సు కోసం పని చేశామన్నారు.ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ నాన్న దామోదర్ రెడ్డి , వేణాన్న, భాస్కరన్నలు మనుషులు వేరైనా ముగ్గురు ఒకే ఆత్మగా ఉన్నారని అన్నారు. మా కుటుంబంలో ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఉమ్మడి కుటుంబంగా ఉన్నామని ఇప్పుడు కూడా అదే కొనసాగిస్తామన్నారు. రాజకీయాల్లో దామన్న అందరి గురించి ఆలోచన చేసిన తన కుటుంబం గురించి ఆలోచన చేయలేదని తన కుటుంబం అంటే వేణాన్న భాస్కరన్న అని అన్నారు. వేణారెడ్డికి ఒక పదవి వచ్చింది భాస్కర్ కు కూడా ఏదో ఒకటి చేయ్యాలని దామన్న తలచారని దేవుడి ఆశీస్సులతో తప్పకుండా బాస్కరన్నకు పదవి వస్తుందన్నారు. నాన్న చనిపోయిన నాటి నుంచి గతంలో ఎలా ఉన్నారో ఇప్పుడు' కూడా నాతో అలాగే ఉన్నారని పెద్దన్నలుగా ఉండి అన్ని విషయాల్లో సలహాలు ఇస్తూ నాకు అన్నలు లేని లోటు దామన్న లేని లోటు వీరిలో చూసుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున దామన్న కొట్లాడినట్లు భాస్కరన్న కోసం కూడా కార్యకర్తల తరపున కొట్లాడి అవకాశం వస్తే జిల్లా పరిషత్ చైర్మ న్ ను చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, అబ్దుల్ రహీం, వేములకొండ పద్మ, నాగుల వాసు, రావుల రాంబాబు, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, సాయి నేత, బొజ్జ సంజయ్, గాజుల రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీహన్సీ వైన్స్ పర్మనెంట్ రూమును తొలగించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డి డిమాండ్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీహన్సీ వైన్స్ పక్కన పర్మినెంట్ రూమును తొలగించాలని కాలనీ మహిళలు గత మూడు రోజులుగా నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డిని కాలనీ వాసులు కలిసి వినతి పత్రం అందజేయడంతో ఆయన స్వయంగా శ్రీహన్సీ వైన్స్ పర్మనెంట్ రూమును పరిసరాలను సందర్శించి మహిళలతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ సముదాయాల వద్ద ఓపెన్ జిమ్ము, దేవాలయాలు ,ఫంక్షన్ హాల్స్, గృహ సముదాయాల నడుమ పర్మెంటు రూమును తొలగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తొలగించని ఎడల వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి జగతయ్య పట్టణ బిజెపి అధ్యక్షుడు వస్కుల సుధాకర్, నక్క వెంకటేష్ యాదవ్, కాసుల శంకర్, సొనగంటి రవి ప్రసాద్, గుండాల అంజయ్య,జల్ద భాస్కర్ , నీల సుమన్, తదితరులు అన్నారు.



# భారీ ర్యాలీ నడుమ సీపీఐ అభ్యర్థి రంగారెడ్డి నామినేషన్

దేవరకొండ నీలగిరి వార్త



నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా పల్లా రంగారెడ్డి, ఆయనతో పాటు వార్డు సభ్యుల గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం నామినేషన్ సందర్భంగా భారీగా తరలివచ్చిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి గ్రామంలో అమరుల వీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. అనంతరం నామినేషన్ ధాకలుకు భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ ధాకలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు,కిన్నెర యాదయ్య,కాటం గోవర్ధన్,కాంగ్రెస్ నాయకులు ముత్తని రవీందర్ రెడ్డి, పల్లా భూపతి రెడ్డి, దాసరి వెంకటయ్య,పల్లె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చందంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎండి సాధిక్

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త



చందంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సాధిక్ గ్రామంలో భారీ ర్యాలీ తో పార్టీ కార్యకర్తలు నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చందంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎండి సాదిక్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో చందంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని వారి ఆశీస్సులతో గ్రామ సర్పంచిగా విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశా రు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో గత 2 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ప్రజాపాలన పేరుతో ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలు చేరే విధంగా పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశవ్యాప్తంగా ఒక మంచి స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల స్థాయి కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ముంత విజయలక్ష్మి

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ మండలం ముదిగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముంత విజయలక్ష్మి (మల్లేష్) నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం సర్పంచ్ అభ్యర్థి ముంత విజయలక్ష్మి మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు తాను సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నామినేషన్ దాఖలు చేశానని ఆమె తెలిపారు . రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆమె తెలిపారు. అంతేకాకుండా గ్రామ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుస్తానని ఆమె అన్నారు. అంతేకాకుండా ముదిగొండ గ్రామంలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీటీసీ లు జీవన్ రెడ్డి, చెన్నయ్య చారి, మాజీ సర్పంచ్ సత్యం మేకల వెంకటయ్య ముడిగ కొండయ్య చందగల వీరయ్య గణేష్ గురువయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా పోతు భాస్కర్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , 44వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకల్ని కూరగాయల మార్కెట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో అందరికీ సన్నిహితంగా ఉండే నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకల్ని పట్టణంలోని పలు ప్రాంతాలలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. పోతు భాస్కర్ పట్టణంలోని వ్యాపారులతో సన్నిహిత సంబందాలు కలిగి ఉన్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ లోని వ్యాపారులకు, ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బైరు శైలేందర్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, రావుల రాంబాబు, రుద్రంగి రవి, నీడ్స్ సాజిద్, భానుపురి సేవ బృందం సభ్యులు కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, యామా సంతోష్, శ్రీరంగంరాము,మిర్యాల రామ్మూర్తి, అడ్డగూడూరు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# డిసెంబర్ 7న నవ కలశ పూజ, అయ్యప్ప పడి పూజా మహోత్సవం

దీక్షాధారణ స్వాములు పాల్గొని విజయవంతం చేయాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

డిసెంబరు నెల 7న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిలయర్స్ ట్రెండ్స్ ఎదురు సందులో నిర్వహించే నవ కలశ పూజ, అయ్యప్ప పడి పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు గుండా వెంకన్న (సుమన్), గోపారపు రాజు, బొల్లం సురేష్ లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక శబరి నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు నవ కలశపూజ, అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి ఆహ్వానించి మాట్లాడారు. ఈ నెల 7న సాయంత్రం 5.30 నిమిషాలకు నిర్వహించే ఈ పూజా కార్యక్రమాలకు అన్ని మాలధారణ స్వాములు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి రాము, యాట సతీష్, బి.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.



# మర్రిచెట్టు తాండ సర్పంచ్ గా నేనావత్ గీత జై లాల్ నాయక్ నామినేషన్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నేనావత్ గీత జైలాల్ నాయక్ నామినేషన్ శుక్రవారం గ్రామ పెద్దలు నాయకులతో కలిసి వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు తాను సర్పంచ్ గా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో పంచాయతీలో జరిగేటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బావోజీలు గ్రామ పెద్దలు పార్టీ నాయకులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీకి వలకు చిక్కిన డీటీ చంద్రశేఖర్

- భూమి రిజిస్ట్రేషన్ పై రికార్డులను ఇచ్చేందుకు రూ. 50 వేలు డిమాండ్

- రూ. 20 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న వైనం

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 5:**



తమ తెలియకుండా తమ భూమిలో కొంత ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన విషయమై సమాచార హక్కు చట్టం కింద ప్రొసీడింగ్స్, ఇతర వివరాలను రికార్డుల రూపంలో ఇచ్చేందుకు రైతు నుంచి రూ. 50 వేలు డిమాండ్ చేసి అందులో రూ. 20 వేలు తీసుకుంటూ నల్గొండ జిల్లా చండూరు మండల డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర్ గురువారం రాత్రి హైదరాబాద్ బాలానగర్ చౌరస్తాలో ఏసీబీకి చిక్కారు. స్థానికులు, బాధితుడు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. గట్టుప్పల్ కు చెందిన ఉస్మాన్ షరీఫ్ వ్యవసాయ భూమిలో కొంత ల్యాండ్ ఇతరులపై రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాగ వివరాలను చెప్పేందుకు అధికారులు తిరస్కరించడంతో బాధితుడు సమాచార హక్కు చట్టం కింద రికార్డులను ఇవ్వాలని కోరారు. అయితే భూమి మార్పిడి పై ప్రొసీడింగ్స్ ఇచ్చేందుకు రూ. 50 వేలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు లంచం సొమ్ములో రూ. 20 వేలు తీసుకుంటుండగా వలవేసిన ఏసీబీ అధికారులు డీటీని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# నామాపురం గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా

## కాంగ్రెస్ అభ్యర్థి భిమనపల్లి రామయ్య

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 5:**

మండలం లోని నామాపురం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భిమనపల్లి రామయ్య తనను గెలిపించాలని శుక్రవారం ఇంటింటి ప్రచారం లో ఓటర్లను కోరారు.కాంగ్రెస్ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అభ్యర్థి బిమనపల్లి రామయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి చేస్తానని తెలిపారు అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుకు ఓటేసి రామయ్య ని గెలిపించి గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మునగాలమండల పాస్టర్స్ నూతనకమిటీ ఎన్నిక అధ్యక్షులుగా ఆర్ సిల్వరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 5**

మునగాల: మండల పరిధిలో యేసుక్రీస్తు సేవ చేస్తున్న పాస్టర్స్ నూతన కమిటీని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా జె. సుదర్శనం ఆధ్వర్యంలో మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామంలోని పాస్టర్ గోదేశి రత్నరాజు చర్చిలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కోర్ కమిటీ ఛైర్మన్ రెవ డా కె. శ్రావణ్ కుమార్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ డా కె. జోసెఫ్ ల ఆధ్వర్యంలో ఎన్నికైన కమిటీని ప్రకటించారు. మండల గౌరవ అధ్యక్షులుగా గోదేశి రత్నరాజు, అధ్యక్షులుగా ఆర్. సిల్వరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం. రాజేష్, కోశాధికారిగా డి. వసంత్ కుమార్, ఉపాధ్యక్షులుగా జె. పరిపూర్ణయ్య, జాయింట్ సెక్రటరీగా లాజరస్, కోఆర్డినేటర్ గా ఎం.డి యాకూబ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అబ్రహాంరాజు, హన్యానాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెవ ఆర్. ప్రకాష్, జిల్లా మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్, సీ. హెచ్. ఆదాము, పి. దేవిడ్ రాజు, జె. లూకా, బి. సామ్యూల్ పీటర్, మహేష్ పాల్, జాషువారాజు, ప్రేమానందం, మోషే, రక్షకన్, ఓబద్యా , జె. సామ్యూల్, ఎం. లూకా, జాబెజ్, జాషువా తదితరులు పాల్గొన్నారు.



# బిఎన్ఆర్ కాలనీలో పార్కు నిర్మాణం వద్దనడం అవివేకం

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని బిఎన్ఆర్ కాలనీలో పార్కు నిర్మాణాన్ని వద్దని చెప్పడం వారి అవివేకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపోతు శ్రీరాములు అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి దేవరకొండ పర్యటనలో భాగంగా బిఎన్ఆర్ కాలనీలో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టడంతో అది అభివృద్ధికి నాందిగా చూడాలే తప్ప అభివృద్ధిని అడ్డు కోవడం వారి అవివేకానికి నిదర్శనమని ఆయ న తెలిపారు. అంగన్వాడీ కేంద్రం కావాలని కోరుకోవడంలో తప్పులేదని గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ 19 వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని ఎందుకు నిర్మించలేదని ఆయన సూటిగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడికి సూచించారు. దశలవారీగా రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం లోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభివృద్ధికి బాటలు వేస్తుంటే చూడలేని కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యేకు విద్యాభివృద్ధి గురించి తెలుసని మీరు కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల అప్పీల్ కేసు గెలిచిన సర్పంచ్ అభ్యర్థి కుంచం ఇందిరా- న్యాయవాది ఉయ్యాల నర్సయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 5**

మునగాల:కోదాడ ఎన్నికల అప్పిలేట్ అధికారి(ఆర్డిఓ)ముందు నామినేషన్ చెల్లు బాటు కాదనే (ఇన్ వ్యాలుడ్) విషయంలో మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుంచం ఇందిరా గెలిచినట్లు ఆమె న్యాయవాది ఉయ్యాల నర్సయ్య తెలిపారు. మునగాల మండలం రేపాల క్లస్టర్ లోని నర్సింహులగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి సీపీఎం పర్చిన అభ్యర్థి కుంచం ఇందిరా నర్సయ్య ది.02-12-2025న హైకోర్టు ఉత్తర్వుల మేరకు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నామినేషన్ ను 3 వ తేదీన రేపాల క్లస్టర్ స్టేజ్1 ఎన్నికల అధికారి పరిశీలన చేసిన అనంతరం,ఆమె ఓటు సెప్టెంబర్ నెలలో నమోదు కాలేదని, తనకు ఇచ్చిన ఓటర్ లిస్టు నందు ఆమెకు ఓటు లేనందున ,ఆమె నామినేషన్ చెల్లు బాటు కాదని ప్రకటించారు. నామినేషన్ చెల్లదంటూ ప్రకటించిన రేపాల క్లస్టర్ ఎన్నికల అధికారి నిర్ణయం పై న్యాయవాది ఉయ్యాల నర్సయ్య కోదాడ ఎన్నికల అప్పిలేట్ అధికారి (ఆర్డీవోసూర్య నారా యణ ముందు ది.04-12-2025న అప్పీల్ వేసి,ఎన్నికల నోటిఫికేషన్ నాటికే ఆమె ఆ గ్రామంలో ఓటర్ గా నమోదు అయి ఉన్నారని,ఆమెకు పోటీ చేసే అర్హత ఉందని,హైకోర్టు అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకునే ఆర్డర్ ఇచ్చారని న్యాయవాది తన వాదనలు వినిపించారు. అప్పీల్ అధికారి సూర్యనారాయణ అన్ని అంశాలను పరిశీలించి, పై అధికారులు కలెక్టర్, ఎన్నికల కమిషనర్ లతో సంప్రది ంచి,చర్చించిన అనంతరం ఆమె నామి నేషన్ చెల్లుబాటు అవుతుందని తీర్పు నిచ్చారు.వెంటనే ఆమె నామినేషన్ చెల్లు



బాటుకుచర్యలు తీసుకుంటూ,కుంచం ఇందిరా నర్సింహులగూడెం గ్రామపంచా యతీ సర్పంచ్ పదవికి పోటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల అధికారులను అదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.దీనితో కుంచం ఇందిరా ఆమె భర్త కుంచం నర్సయ్య ఆ గ్రామ సీపీఎం నాయకులు, సీపీఎం బలపర్చిన వార్డు మెంబర్ల అభ్యర్థులు అందరూ కలిసి ఎన్ని కల అధికారులను కలిసి,ఆర్డర్ కాపీలను అందజేసినారు. కేసు గెలిపించిన ఉయ్యాల నర్సయ్య ను సీపీఎం నాయకులు అభినందించారు.

# అమరుడు సాయి ఈశ్వరచారికి ఓయూ ఘన నివాళి

## బహుజన్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 5**

మునగాల:తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు అమ లు చేయకపోవడంతో మానస్తాపానికి గురై హాత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరా చారికి ఓయూలో బిసి విద్యార్థి జెఏసి ఆధ్వ ర్యంలో ఘన నివాళి అర్పించారు.వారి కుటుంబానికి అన్ని విద్యార్థి సంఘాలు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబాన్నిఆదుకోవాలని,కుటుంబానికి కోటి రూపాయల నగదు...ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలన్నారు, కత్తి వీరన్న బహుజన బహుజన్ స్టూడెంట్ యూని యన్ రాష్ట్రఅధ్యక్షులు డిమాండ్ చేశారు,ఈశ్వరాచారి త్యాగానికి అయినా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు స్పందించి పార్లమెంట్ సమావేశాలలో బిసి బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు.బిసి సం ఘాలు బాధ్యతగా వారి కుటుంభానికి అండగా నిలవాలని....తెలంగాణ ప్రజలు వారి ఆశయాలు నెరవేర్చడానికి ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి జెఏసి చైర్మన్ కొమనబోయిన సైదులు యాదవ్,పొలిటికల్ జెఏసి చైర్మన్ వలిగొండ నరసింహ,అసిస్టెంట్ ప్రొ. వెం కటేశ్వర్లు,బిసి విద్యార్థి జెఏసి వైస్ చైర్మన్ బారి అశోక్ కుమార్,హంస ఓయూ అధ్య క్షుడు నామ సైదులు,బిసి జెఏసి రాష్ట్ర



కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, ఎఐఎస్ఎఫ్ ప్రెసిడెంట్ ఉదయ్, మాల స్టూడెంట్స్ జేఏసీ రాహుల్ రావు,విద్యార్థి జెఏసి అధికార ప్రతినిధి నూకల మధు యాదవ్,విద్యార్థి నాయకులు కరణ్ మహేష్, శివ, శేఖర్, నగేష్, పార్థివ్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# రేపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెజవాడ సీతారాములు పేరును ఖరారు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 4**

మునగాల: మండల పరిధిలోనిరేపాల గ్రామ పంచాయితీలో రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం సమావేశం జరిగింది. గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, కీలక నాయకులు కలిసి జరిగిన ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థిగా బెజవాడ సీతారాములు పేరును ఏకగ్రీవంగా ఖరారు చేశారు.అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో ఆర్కట్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమపంగు మోహన్, తదితర ప్రధాననాయకులు సమన్వయం వహించారు. గ్రామ అభివృద్ధి, పల్లెప్రజల సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేతలు తెలిపారు.అభ్యర్థిని కాంగ్రెస్ శ్రేణులు ఏకగ్రీవంగా సమర్థిస్తున్నట్లు వెల్లడించడంతో, గ్రామ ప్రజలు కూడ సీతారాములు కి మద్దతు తెలపాలని పార్టీ నాయకులు కోరారు. రేపాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు అవకాశం ఇస్తే కృషి చేస్తానని అభ్యర్థి సీతారాములు తెలిపారు.



# ముగిసిన నామినేషన్ ల పర్వం సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి పరమేష్ నామినేషన్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ డిసెంబర్ 5 :**

నారాయణఖేడ్ నియోజక వర్గంలో ఆయా గ్రామాలకు చెందిన ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్ చివరి రోజు దాఖలు చేశారు శుక్రవారం తో నామినేషన్ ల పర్వం ముగిసింది సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పరమేష్ బి ఆర్ ఎస్ పార్టీ తరపున శుక్రవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ మాట్లాడుతూ.... గత మూడుసార్లుగా గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించారాని అన్నారు. నాలుగవసారిగా గ్రామ ప్రజల మద్దతుతో నామినేషన్ వేశామన్నారు. గ్రామం భివృధి కోసం కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే యం భూపాల్ రెడ్డి సహకారం తో గ్రామానికి రోడ్లు, మంచి నీటి వసతి, లైట్స్, మురికి కాలువలు తదితర అభివృద్ధి పనులు చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అందే విధంగా చూస్తానన్నారు. అం తకుముందు గ్రామ ప్రజలతో కలసి వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు , బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు .



# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బర్మ ప్రవీణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు గంగయోల వెంకటేష్, బోగారం వెంకటేష్, గరిసె సతీష్, మంత్రి రఘునాథ్, గంగయోల రాకేష్, చింతల రాజు యాదవ్, పోశెట్టి భిక్షపతి, యాదగిరి యాదవ్, సాయినాథ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వర్ చారి భౌతిక ఖాయానికి ప్రముఖుల కన్నీటి నివాళి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి భౌతిక ఖాయానికి జగద్గిరిగుట్ట లోని అతని నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ స్పీకర్ మధుసూదనా చారి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే విప్ కేపీ వివేకానంద, దాసోజు శ్రవణ్ తదితరులు నివాళులు అర్పించారు. పలువురు బీసీ సంఘాల నాయకులతోపాటు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.



# పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నాలి

## మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర

**ముదిగొండ, డిసెంబర్ 5, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ఈరోజు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించారు. వరి, పత్తి పంటల కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అవశేషాలు కాల్చడం వల్ల పంటలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడం, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం వంటి అనేక నష్టాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు. గ్రామాల్లో చాలా సందర్భాల్లో అవశేషాల కాల్చివేత కారణంగా భారీ అగ్నిప్రమాదాలు సంభవించి విలువైన ఆస్తులు, మూగజీవాలు నష్టపోయిన ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. ఎక్కువ వేడి తగలడంతో భూమి నత్రజని, బాస్వరం వంటి అవసరమైన పోషకాలను కోల్పోతుందని వివరించారు.అవశేషాలు నేలలో కలియదున్నితే సేంద్రియ కర్బన శాతం పెరిగి పంట దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్పేట్ చల్లితే రెండు వారాల్లో అవశేషాలు పూర్తిగా మురిగి పోషకాలుగా మారుతాయని, ఫలితంగా డీఏపీ వినియోగం సగానికి తగ్గవచ్చని పేర్కొన్నారు. ఎకరాకు దాదాపు ఒక టన్ను సమానమైన ఎరువు రూపంలో భూమికి పోషకాలు అందుతాయని తెలియజేశారు. కలియదున్నిన అవశేషాల ద్వారా మొక్కలకు అదనంగా



నత్రజని, పాస్పరస్ లభించడంతో పాటు జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మ ధాతువులు కూడా చేరతాయని అన్నారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి పంటలు ఎండను తట్టుకునే శక్తి పొందుతాయని వివరించారు. అన్నదాతలందరూ పంట అవశేషాలు కాల్చకుండా తప్పనిసరిగా నేలలో కలియదున్నే పద్ధతిని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా, రైతులు గుండు రామారావు, లక్ష్మీకాంత్, మొక్క నరసింహారావు, కాసయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ప్రస్తుత

## ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్సీ అయిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బస్వరాజు సారయ్య జన్మదిన వేడుకలను తూర్పు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.సలీం మహమ్మద్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ స్టేషన్ రోడ్ గల బాపూజీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు అరటి పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బస్వరాజు శ్రీమాన్, జన్ను రవి, గోరంట్ల రాజు , మాజీ కౌన్సిలర్ పాషా, కే రవి జి మధు ప్రేమ్చంద్ పృధ్వి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

**- అభినందించిన కోచ్ ఓలేటి, సాహితీ కళాశాల**

**- చెన్నైలో జరగే జాతీయస్థాయిలో సిరి ప్రతిభను చాటనుంది**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్5:**

తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని కోచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారిణి గద్దల సిరి మాట్లాడుతూ జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం నా కల అని, ఆడే అవకాశం రానే వచ్చిందన్నారు. ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తానని, అందుకు మా కోచ్ సాంబమూర్తికి నా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. దీనికి కృషి, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ లు మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



# డివిజన్ ప్రజలు పారిశుద్ధ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి

## అనారోగ్యానికి గురికావద్దు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నీరు నిల్వ ఉన్న చోట్లనే దోమలు పుట్టుక వచ్చి ప్రజలకు హాని చేకూర్చుతుందని దీనివలన ప్రజలు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతున్నారని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు వరంగల్ మహా నగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో డివిజన్లోని కరీమాబాద్ చాకలివాడ దసరా రోడ్ కురుమవాడ కటిక వాడ రామస్వామి టెంపుల్ కరీమాబాద్ మెయిన్ రోడ్డు లో మలేరియా సిబ్బంది చేస్తున్న ఫాగింగ్ విధానాన్ని పరిశీలించినాడు ప్రజలతో మాట్లాడుతూ చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకూడదని కార్పొరేషన్ స్వచ్ఛ ఆటో పారిశుద్ధ సిబ్బందికి అందించాలని ఆయన కోరినారు ప్రజలు ఎవరైనా అనారోగ్యంగా గురైన చో వెంటనే డాక్టర్ను సంప్రదించి వైద్యం పొందాలన్నారు నాయకులు మరుపల్ల గౌతం మలేరియా సిబ్బంది ఉన్నారు.



# సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ కల్పించండి

## రద్దయిన రైళ్లను పునరుద్ధరించండి-రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వద్దిరాజు వినతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 5:**

జిల్లా కేంద్రంతో పాటు వర్తక, వ్యాపార కేంద్రంగా ఉన్న ఖమ్మంలో పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని, కోవిడ్ వ్యాప్తి సమయంలో జిల్లాలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నేత వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో రైల్వే మంత్రిని కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీహార్, ఢిల్లీ, రాజస్థాన్ వైపు వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యంగా గయా మాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఇరుముడి ధరించి, అయ్యప్ప సన్నిధానం శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన, ఇంటర్ సీటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోవిడ్ వ్యాప్తి సమయంలో ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట - విజయవాడ, డోర్నకల్ - భద్రాచలం, కాజీపేట - మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలు తిరుపతి వరకు పొడిగించి తిరుమల వెళ్లే భక్తుల ఇబ్బందులు తొలగించాలని, భద్రాచలం రోడ్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును మంజూరు



చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# బాలికల మెరుపు ప్రదర్శన

## రాష్ట్ర జూనియర్ కబడ్డీలో ఖమ్మంకి మూడో స్థానం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 5:**

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు నల్గొండ జిల్లా హాలియాలో ఈ నెల 2 నుంచి 4 వరకు జరిగాయి. మొత్తం 33 జిల్లాల జట్లు బరిలోకి దిగిన ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా బాలికలు అద్భుత ప్రతిభ కనబరచి మూడో స్థానాన్ని సాధించారు. ఖమ్మం జట్టు సాధించిన విజయంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి క్రీడాకారిణులను అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు సామినేని హరిప్రసాద్, మోతారపు సుధాకర్, ప్రసాద్ రావు, డాక్టర్ సుధాకర్ తదితరులు జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



**-హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో నర్సంపేటకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహదారు వేం నరేందర్ రెడ్డి.**

**- పుష్ప గుచ్ఛాలు, పూలమొక్కలతో స్వాగతం పలికిన మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి వరంగల్ జిల్లా నర్సంపేటకు శుక్రవారం చేరుకున్నారు. హైదరాబాద్ నుండి హెలిక్యాప్టర్ లో నర్సంపేట పరిధిలోని బంజారా భవన్ వద్ద ఏర్పాటు చేసిన హెలీపాడ్ కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ



సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ తదితరులు పుష్ప గుచ్ఛాలు, పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. హెలిపాడ్ వద్ద నుండి నర్సంపేటలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు, ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బయలుదేరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన

## నగర మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజాపాలన- ప్రజా విజయోత్సవ వారోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం నర్సంపేట లో హెలిప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి పూల మొక్కను అందజేసి శాలివతో సత్కరించి స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## శబరిమళకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మండల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలకు బయలు దేరారు నగరంలోని శంభునిపేట ప్రాంతంలోని శ్రీ కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలోని అయ్యప్ప కుటిరం జడల రాము, కందికొండ మోహన్ గురు స్వాముల ఆధ్వర్యంలో 12 మంది అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమళకు బయలుదేరారు. కార్తీక మాసం ప్రారంభంలో అయ్యప్ప మాలధారణ చేసిన ఈ స్వాములు తమ 41 రోజుల మండల దీక్షను పూర్తి చేసుకొన్నారు. అనంతరం అత్యంత భక్తి శ్రద్దలతో, అయ్యప్ప శరణు ఘోషల మధ్య ఇరుముడులు కట్టుకుని తలపై ఎత్తుకొని శుక్రవారం శబరిమళ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాస్, భాస్కర్ స్వామీ, జనార్ధన్ స్వామీ, రాజమౌళి స్వామీ, హరి, రాము, శేఖర్, నాగరాజు, ప్రశాంత్ తదితరులు ఇరుముడులు కట్టుకొని శబరిమళకి బయలుదేరారు.



## బీజేపీ జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్

**బీజేపీ నేతల అక్రమ నిర్భంధాలు హౌస్ అరెస్ట్ లపై జిల్లా అధ్యక్షులు**

**గంట రవికుమార్ ఆగ్రహం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సభకి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ లు, గృహ నిర్బంధాలు చేయటంపై బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ లు చేస్తారా ? అంటూ మండిపడ్డారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు.ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని రవికుమార్ దుయ్యబట్టారు.
బీజేపీ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులను గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీజేపీ నేతలపై ప్రభుత్వం జులుం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని గంట రవికుమార్ అన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులను జిల్లా అధ్యక్షులు ఖండించారు.




## విత్తనం మొక్కజొన్నకు అగ్రిమెంట్ తప్పనిసరి- డి ఏ వో

నీలగిరి వార్త వైరా:

విత్తన మొక్కజొన్న సాగుకు రైతు పండించే ఆడ మగగాను ఏ పంటకు అయినా అగ్రిమెంట్ తప్పనిసరిగా ఉండాలి అని జిల్లా వ్యవసాయ అధికారి (డిఏవో) ధనసరి పుల్లయ్య అన్నారు. వైరా మండలంలోని సోమవారం లో శుక్రవారం ఏ డి ఏ కరుణశ్రీ తో కలిసి రైతులతో ఆయన క్షేత్ర ప్రదర్శన, సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సాంకేతిక సంస్థ పిడి భూక్య సరిత తదితరులు పాల్గొన్నారు.



## మస్జిద్ సదర్ సబ్ నియామకం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మస్జిద్ సదర్ సబ్ గా ఇంత మాజ్ ఎన్నికైనట్లు కమిటీ సభ్యులు శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. మందమర్రి మొదటి జూన్ కేంద్రంగా ఉన్న అస్ర అహెలే సున్నిత్ విల్ జమాత్ మస్జిద్ లో సదర్ సబ్ గా ఇంత మాజ్ ను నూతనంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మస్జిద్ పెద్దలు ఇంత మాజ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మస్జిద్ అభివృద్ధికి కోసం ముందు ఉంటానని మత పెద్దల సలహాలు సూచనలతో ముందుకు వెళ్ళడం జరుగుతుందని సదర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షబీరుద్దిన్ షబ్బీర్ సజ్జ, షబ్బర్, షేక్ కమ్మర్, అజీజ్, యాకుబ్, భాష, యూసుఫ్ పాల్గొన్నారు..



## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు**

**- రఘునాథ పాలెం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ**

రఘునాథ పాలెం, నీలగిరి వార్త

డిసెంబర్ 5:

పంచాయతీ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుదామా రావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని, పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో పరిశీలకుల వెంట రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ గా జవాజి అశ్వినికి మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం - చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

నీలగిరి వార్త వైరా:

వైరా మండల తాటిపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీమతి జవ్వాజి అశ్విని నాగరాజు గెలుపు కాంక్షిస్తూ ముమ్మరంగా డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓర్ అభ్యర్థిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు , తాత నిర్మల , వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ , వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతా రాములు , తెళ్ళురి వీరయ్య , మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళలు పెద్దఎత్తున తాడిపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీమతి జవ్వాజి అశ్విని నాగరాజు గెలుపు కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు... ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే తాటిపూడి గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించి అభివృద్ధిలో నడిపించడం జరిగింది అదేవిధంగా ఇక్కడ నిర్మించడం జరుగుతోంది అదేవిధంగా అంతర్గత సిసి రోడ్లు డ్రైన్లు అనేక అనేక మౌలకువషతలను కల్పిస్తూ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి మీరందరూ తోడ్పడాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను....





## వైశ్య సంఘం నాయకులకు ఘనంగా సన్మానం చేసిన

**- మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి నూతన వైశ్య సంఘం**

**- అధ్యక్షుడు సిద్ధిశ్రీధర్ కు అభినందనలు.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌ను, అలాగే జిల్లావైశ్యసంఘం అధ్యక్షుడు కిషన్ గుప్తాను, ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శను గుప్తాను మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి,వారికి తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.
సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల సంతకాల సేకరణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీ పై వినూత్న కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డులు, బూత్ ప్రాంతాల్లో ప్రజలు, వ్యాపారుల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎం.డి. షరీఫ్ బాయ్, యూత్ నాయకులు నీరేటి వెంకటేష్ మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో అత్యంత భలమైన ఆయుధం ఓటు హక్కు మాత్రమే అని అన్నారు. అలాంటి ఓట్లు నేడు చోరీకి గురి కావడంలో భారత్ కు పెట్టింది పేరు అంటూ ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసయ్య, రేగుల శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పి.డి యాక్ట్ పెడతాం - సిఐ శశిధర్ రెడ్డి

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రామగుండం కమిషనరేట్ పరిధిలో పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయాందోళనలకు గురి చేసిన కఠిన చర్యలు ఉంటాయి అని పిడి యాక్ట్ పెడతాం అని శశిధర్ రెడ్డి అన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ప్రతి రౌడీషీటర్ పోలీస్ నిఘాలో ఉంటారని స్పష్టం చేస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై శివనితి రాజశేఖర్, రామకృష్ణా పూర్ ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్సై ఆంజనేయులు పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## సాయి ఈశ్వర్ చారి మృతి బాధాకరం

**- బాణాల కుమార్ స్వామి జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియన్**

**- కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆత్మహత్య బాధాకరం బాణాల కుమారస్వామి. మాట్లాడుతూ. .సాయి ఈశ్వ రాచారి ని బతికించు కోలేకపోయాం .. ఇది చాలా బాధాకరమైన విషయం బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనత కార ణంగా ఇలా చేశాడని చెబుతు న్నారు. తెలం గాణ ఉద్యమంలోనే అనేక మందిని కోల్పోయాం.బీసీ రిజర్వేషన్లను బరిగీసి కొట్లాడి సాధించుకుందాం. ప్రాణాలు ఇవ్వటం మాత్రం సరికాదు. గత రెండేళ్లుగా మనం కొట్లాడుతున్నాం. అందరి సమిష్టి పోరాటం కారణంగా బీసీ బిల్లులు వచ్చాయి. రాష్ట్రపతి వద్ద బిల్లులు ఉన్నాయి. ప్రజా పోరాటాల ద్వారా వాటిని సాధించుకుందాం. బీసీ బిల్లు ఘటం చివరి దశలో ఉంది. ప్రజా ఉద్యమాల ద్వారానే బిల్లు సాధ్యమవుతుంది. సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాలి. వాళ్ల తమ్ముడికి ఉద్యోగం ఇస్తే కుటుంబాన్ని చూసుకుంటాడు. ఖచ్చితంగా బీసీ బిల్లు సాధిస్తామని హామీ ఇస్తున్నా. ఈశ్వరాచారి మరణం దురదృష్టకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. స్వర్ణకారులు తమ లక్ష్యం పట్ల ఎంతో కమిట్ మెంట్ తో ఉంటారు. తెలంగాణ ఉద్యమంలో కూడా శ్రీకాంతా చారి ప్రాణాలు అర్పించాడు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమం కోసం జీవితాన్ని ఫణంగా పెట్టారు. ఈశ్వరాచారి కూడా స్వర్ణకారుల వృత్తి చేశాడు. బీసీ బిల్లు కోసం ప్రాణాలు అర్పించాడు బాణాల కుమార్ స్వామి ఆరోపించారు.

# కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు ఎంతో ప్రత్యేకత

-36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతో మందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషించడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీపురంలో "అయ్యప్ప సేవ రత్న" అవార్డును కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష్ఠ, సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు.

వృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు. పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థులకు నోటు బుక్స్, టెక్స్ట్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా



టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వాములలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాపరులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్రమాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామస్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

-పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం
-కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ
-పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్.

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాల యంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని మరియు పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మొదటగా వాస్తు పూజ,



గణపతి, సుబ్రహ్మణ్య మరియు తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు. స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సాయి చారి మరణం రాష్ట్ర ప్రభుత్వ హత్యే

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

బీసీ రిజర్వేషన్ల కోసం సాయి చారి మరణం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు విచారం వ్యక్తం చేశారు. శాతవాహన యూనివర్సిటీ ముందు గల జ్యోతిభా పూలే విగ్రహం దగ్గర సాయి చారి మరణానికి విచారం వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ సాయి చారి మరణంకు ఏం సమాధానం చెబుతుందని అడిగారు. సాయి చారి మరణం ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ హత్య గా అభివర్ణించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం ఎంతో మంది ప్రాణాలు బలిగొన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల కోసం మరల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని అన్నారు. విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్ గౌడ్ మరియు జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మాదాసు సంజీవ్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రాణాలు వదులుతేనే వారి న్యాయమైన హక్కులను నెరవేరుస్తారా అని ప్రభుత్వాన్ని అడిగారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత చారి బీసీల కోసం సాయి చారి ప్రాణాలు వదిలారని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే బీసీల సత్తా చూపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్,బీసీ నాయకులు మంతెన కిరణ్ , వంగల రవిగోపాల్, దుంపటపల్లి మురళి చారి, కుసుంబ ఆదర్శ్, గోడిశల రమేష్ , పండాల రమేష్ ,సాయి, కె పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ పొన్నాల తిరుపతి, మున్నకపు సంఘం కోశాధికారి దొంతి రమణ, ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు నాంపల్లి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద డబ్బుల బ్యాగును దొంగిలించిన నిందుతుడు అరెస్ట్, రిమాండ్

- నిందుతుని వద్ద 3,92,500/-రూపాయలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**నిందితుని వివరాలు:**

**బండారి బాలరాజు తండ్రి: పర్శరాములు వయస్సు 50**
**నివాసం: రుంద్రారం మండల్ వేములవాడ.**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వేములవాడకు చెందిన నార్ల శ్రీనివాస్ హైదరాబాదులోని హోల్సేల్ దుకాణాలకు చెల్లించాల్సిన 3,97,500/- రూ. నగదుతో పాటు తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, హెల్త్ కార్డు, ప్రెస్ అక్రిడేషన్ కార్డు, బస్ పాస్, రెండు చెక్కులు ఉన్న పర్సును క్యాష్ బ్యాగ్లో ఉంచుకొని డిసెంబర్ 3న ఉదయం 11:40 గంటలకు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సులో ఎక్కారు. లాస్ట్ సీట్ కింద బ్యాగ్ ఉంచి కూర్చున్న ఆయన కొద్దిసేపటికి ముందు సీటుకు మారి కూర్చొన్నారు. అందాదా 12:15 గంటలకు తంగళ్ళపల్లి వద్దకు చేరుకునే సరికి వెనుక సీటుకు వెళ్లి చూసినప్పుడు బ్యాగ్ కనిపించకపోవడంతో కండక్టర్ను విచారించగా, సిరిసిల్ల వద్ద ఒక వ్యక్తి బస్సు దిగినట్టు చెప్పాగా, శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని పోలీస్ సిబ్బంది వెంటనే రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వేములవాడ నుండి సిరిసిల్ల వరకు ఉన్న అన్ని సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుంద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజు గా గుర్తించి ఈరోజు అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు తాను వేములవాడలోనే సిద్ధిపేట్ బస్సులో ఎక్కి వెనుక సీటులో కూర్చున్నట్టు, పిర్యాది తన పక్కనే బ్యాగ్ను సీట్ కింద పెట్టినట్టు గమనించి అవకాశం దొరికినప్పుడు బ్యాగ్లో ఉన్న డబ్బులను చూసి దొంగతనం చేయాలని భావించి, సిద్దిపేట్ టికెట్ తీసుకున్నప్పటికీ చంద్రంపేట్ వద్ద దిగానని ఒప్పుకున్నాడు. పోలీసులు నిందితుడి వద్ద నుండి మొత్తం నగదును రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్కు తరలించడం జరిగింది డీఎస్పీ తెలిపారు. బస్సులలో ప్రయాణించేటప్పుడు చుట్టూ ప్రక్కల ఉన్న వారిని గమనించి విలువైన వస్తువులు, నగలు మరియు డబ్బులు ఉన్న బ్యాగులను వారి యొక్క చేతిలోనే పట్టుకొని జాగ్రత్తగా ఉండాలని, ఇతరులు ఏమైనా తును బండారాలు గని వాటర్ గాని ఇస్తే తిసుకోకుడదని తెలిపినారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రావికుమర్ లను డిఎస్పీ గారు అభినందించారు.

# ఘనంగా సద్గురు శ్రీ శబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తాడ్వాయి మండలంలో ఘనంగా సద్గురు శ్రీ శబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవం. తాడ్వాయి మండల కేంద్రంలో సద్గురు శ్రీ శబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవ వేడుకలు శోభాయమానంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి పాదుకాలకు అభిషేకం చేశారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో సాగాయి. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని,వచ్చిన భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికులు,భక్తులు,సేవక బృందం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రామగుండం పెరుక సంఘం నూతన కమిటీ ఎంపిక

ఐక్యంగా సభ్యుల నిర్ణయం

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**డిసెంబర్ 5 :**



స్థానిక గోదావరిఖని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నేడు పురగిరి క్షత్రియ రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సంఘం నూతన కమిటీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించగా, సభ్యులు ఐకమత్యంతో తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం అధ్యక్షుడిగా పోతరాజు అంజయ్యను, ఉపాధ్యక్షులుగా మీస రఘురామ్, బొల్లా చంద్రశేఖర్, కోట రాజు, ముద్దాసాని తిరుపతిలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మార్తా రాజేశం, కోశాధికారిగా కందుల సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా జాయింట్ సెక్రెటరీలుగా గొపతి కనకరాజు, ఎంబడి కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పేరుక సంఘం అభివృద్ధి, సభ్యుల ఐక్యత, సమాజ సేవలను ప్రాధాన్యంగా తీసుకుని నూతన కమిటీ కట్టుబడి పనిచేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు కందుల సంధ్యారాణి, బండి చంద్రమౌళి, బోడకుంట చొక్కయ్య, అచ్చ వేణు, లగిశెట్టి చంద్రమౌళి, దుండే మల్లేశం, కనుగంటి శ్రీనివాస్, మీస శ్రీనివాస్, మద్ది కుమార్, పెట్టేం రాములు, ఆకుల సత్యనారాయణ, మీస వికాస్, నరేందర్, బేర ఈశ్వరయ్యతో పాటు అనేక మంది కుల బంధువులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వి ఎల్ నరసింహారెడ్డిదినకర్మ జోహార్ కామ్రేడ్ నరసింహారెడ్డికి

- ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు
- నీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం సార్

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

లక్ష్మీ గార్డెన్. దేవునిపల్లి కామారెడ్డి లో కామ్రేడ్. వి. ఎల్. నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది. దినకర్మ ను. భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ కామారెడ్డి జిల్లా కమిటీ మరియు ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆర్టిసి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్. హవాలి వర్కర్స్ యూనియన్ మరియు ప్రముఖ న్యాయవాదులు ఇతర వామపక్ష. బహుజన. రాజకీయ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ కామారెడ్డి జిల్లా కార్యదర్శి సిపిఐ. కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి బాలరాజ్. జిల్లా నాయకులు ఈశ్వర్ దేవయ్య మల్లేష్ హనుమాన్లు. సాయిలు ప్రవీణ్ స్వప్న. రాజమణి. ప్రముఖ న్యాయవాదులు జగనాథం వెంకట్రామిరెడ్డి శ్యాం గోపాల్ రెడ్డి సిద్ధిరాములు. %దీశ్రీట% రాష్ట్ర నాయకులు సిద్ధిరాములు సాయి కృష్ణ విద్యార్థి ప్రజా సంఘ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.






# బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతిని:ధి నీలగిరి వార్త:**

బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా పదాధికారుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఇంచార్జి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి బీజేపీ కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ చేసి బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కామారెడ్డి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరుపున బిసి లకు 50 శాతం బలపరిచామని అన్నారు. అబద్ధపు 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని అన్నారు. జిల్లా లోని అన్ని మండలాల పరిధిలో బీజేపీ తరుపున సర్పంచ్, వార్డు సభ్యులకి అభ్యర్థులను నిలిపామని మెజారిటీ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని అన్నారు.



# గిరికాల బావి మాయం..?



- ప్రజా ప్రతినిధుల చేతుల్లో ప్రభుత్వ భూములు..?
- సర్పంచ్ అయామ్ లో కాలువలు కుంటలు మాయం..?

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

నవంబర్ 24,2025 తేదీన రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు.. కొత్తపల్లి మండలం ఎలగందల గ్రామంలో సర్వేనెంబర్ 1310 / ఏ లో భూమి మూడు సంవత్సరాలుగా వివాదం లో ఉంది ఇట్టి సర్వే నెంబర్ 1310/ఏ 0.06 గుంటలు భూమిలో గ్రామపంచాయతీ సంబంధించిన భావి మరియు పంపు రూము నెంబర్ 10 79/6 గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిని గతంలో 2005లో రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ సృష్టించుకుని భూమికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ద్వారా ఇంటి నెంబర్లు తీసుకున్నారు. కార్యదర్శి ఎలాంటి నిర్మాణాలు లేకున్నా ఇంటి నెంబర్లు జారీ చేయడం జరిగింది. 26. 12.203 రోజున గసికంటికుమార్ అనే వ్యక్తి టాక్స్ కూడా చెల్లిస్తున్నాడు, అయినా కూడా ఇట్టి స్థలము విషయంలో వివాదం ఉన్నదని తెలిసి కూడా ఎలగందుల గ్రామపంచాయతీ సెక్రటరీకి కావలసిన వాళ్లకు నెంబర్లు ఇస్తున్నాడని ఆరోపణ ఉన్నది. ప్రజాప్రతినిధుల కు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ఇంటి నెంబర్లు ఇస్తున్నారని అదేవిధంగా పర్మిషన్ లేకుండా ఇల్లు కట్టుకోవడానికి సహకరిస్తున్నారని గంగాధర అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని నాగిని శ్రీనివాస్ సామాజిక ఉద్యమకారుడు ఆరోపిస్తున్నాడు. వెంటనే



విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు ఎలగందల గ్రామంలో, జామ తోటలో ఉన్నగిరకాల బావి గ్రామంలో ఉన్న సగం మంది మంచినీళ్లకు ఉపయోగించేవారు, అటువంటి బావిని ఓ మాజీ ప్రజా ప్రతినిధి తన హయాంలో తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి, బావిని పూడ్చి ఫ్లాట్లు చేసి అమ్మేసినాడు,పక్కనే ఉంటున్న నారాయణ అనే వ్యక్తిని 30 సంవత్సరంల నుండి నివాసం ఉంటున్నాడు, కొత్త ఇల్లు కట్టుకోవడానికి పాత ఇల్లు కూల్చిన తర్వాత కూడా, ఇల్లు కట్టకుండా పోలీస్ స్టేషన్లో చుట్టూ తెప్పిస్తున్నారు ,గంగాధర అనిల్ అనే వ్యక్తిని కూడా, తన తాత కు సంబంధించిన స్థలంలో రేకుల షెడ్డు వేస్తే ఇంటి పర్మిషన్ ఇవ్వకుండా, కోర్టు నుంచి నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఆరోపిస్తున్నాడు.

## ప్రతి ఇంటి సమస్య నా సమస్యనే భావించి పగలు రాత్రులు పనిచేస్తాను

- గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తాను
- మద్దిర్యాల గ్రామ సర్పంచి అభ్యర్థిగా ముక్కెర రాజ మొగిలి హామీ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 05:**



గ్రామ ప్రజల అభివృద్ధి, సంక్షేమం తన ఏకైక లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి ముక్కెర రాజ మొగిలి తెలిపారు. మద్దిరాల గ్రామంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే తన ధ్యేయమని అన్నారు. "గ్రామ అభివృద్ధి మాటల్లో కాదు పనుల్లో కనబడాలి. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాను. ప్రతి ఇంటి సమస్య నా సమస్యనే భావించి పగలు-రాత్రులు పనిచేస్తాను. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల కోసం స్వయం-సహాయక ప్రణాళికలు, రైతుల కోసం మెరుగైన సదుపాయాలు తీసుకొస్తాను" అని పేర్కొన్నారు. అభ్యర్థిగా నిలబడటం సేవా పరమార్థంతోనేనని, గ్రామ ప్రజల నమ్మకానికి తగినట్లుగా అహర్నిశలు శ్రమిస్తానని రాజమొగిలి హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో జరిగే ప్రతి కార్యకలాపంలో పారదర్శకతను పాటిస్తూ, ప్రజలతో కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## నాడు అభివృద్ధి చేసింది మనమే, నేడు అభివృద్ధి చేసేది మనమే

- పెద్దపేట గ్రామ పంచాయతీ,సర్పంచ్ అభ్యర్థి
- మాజీ సర్పంచ్ పెంట. సత్తయ్య.

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



గ్రామ అభివృద్ధి పట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,గతంలో చేసిన సేవలతో పాటు నేడు మరింత వేగంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం, పెద్దపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ పెంట.సత్తయ్య అన్నారు.గ్రామంలో ప్రాథమిక సదుపాయాల విస్తరణ, మౌలిక వసతుల పెంపు, కార్యక్రమాల అమలు వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సత్తయ్య వెల్లడించారు.ప్రజలకు మరింత చేరువవుతూ ప్రతి ఇంటి అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పంచాయతీ పాలన సాగిస్తామని అయన పేర్కొన్నారు.గ్రామంలో ఇప్పటికే సాగిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలపై స్పందిస్తూ,రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధి గ్రామ ప్రజల్లో ఆశావహాన్ని పెంచుతు.గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిస్వార్థంగా పనిచేస్తాం అని తెలిపారు.గతం నుంచి నేటి వరకు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపడేలా పనిచేస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## బీజేపీ లోకల్ బాడీ ఇంచార్జి విక్రం రెడ్డితో భేటీ అయిన

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమన్నగారి రాజమోహన్ రెడ్డి.

**నీలగిరి వార్తలు**




భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లోకల్ బాడీ ఇంచార్జి విక్రమ్ రెడ్డిని, నాయకులు ఉమన్న గారి రాజమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ ఎన్నికలు స్థానిక ఎన్నికల రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు పలువురు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్,బీజేపీ లే కారణం

-రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మబలిదానాలు వద్దు,ఉద్యమాలే ఊపిరిగా సాధించుకుందాం.

- రేవంత్ రెడ్డి,కిషన్ రెడ్డి లే ఈ హత్యకు బాధ్యత వహించాలి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న ఈశ్వర చారి మృతికి ముమ్మాటికీ రాష్ట్ర కాంగ్రెస్,కేంద్ర బీజేపీ లే కారణమని,తక్షణమే సర్పంచ్ ఎన్నికలు నిలిపివేయాలన్నారు.కాంగ్రెస్,బీజేపీ లో ఉన్న బీసీ నేతలు తమ పదవులకు రాజీనామా చేయాలని, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదించాలని అన్నారు.సాయి ఈశ్వర్ మృతి తొలైన కేంద్రం,రాష్ట్రం దిగి రావాలి,మృతిపై తక్షణమే పార్లమెంట్ లో చర్చ జరగాలి,ప్రయివేట్ బిల్లు పెట్టి ఆమోదించాలి అని అన్నారు.సాయి ఈశ్వర కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. ఇప్పటికైనా ఈ బలిదానం తోనైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 9వ షెడ్యూల్ లో చేర్చి బీసీలకు రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్ల ను కల్పించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీల నాగరాజు,సాప శివరాములు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,గుడిసె యాదగిరి,అంగడి బాబా,లక్ష్మణ్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మొదటి దశ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో మొదటి విడతలో జరగనున్న పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆరా తీశారు. కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటి దశలో ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలు, వార్డుల వివరాలను, ప్రత్యేక పర్యవేక్షణ సెల్ నుంచి అందిన నివేదికలను సమీక్షించి, ఇప్పటివరకు నామినేషన్ల పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు 7 వచ్చాయన్నారు. అలాగే బ్యాలెట్ పత్రాలు, సర్వీస్ ఓటర్లు, ఓటరు సౌకర్యాల కేంద్రాల ఏర్పాట్లు ప్రతీ మండలంలో ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తదితరులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. విడతల వారీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల పారదర్శకత, నిబంధనల అమలు, సమయానుసార చర్యలు తీసుకోవడం వంటి అంశాల పై కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, ఆర్డీవో వీణ, డీపీవో మురళీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కీ. శే. బీజ్జాల సోమన్న కుటుంబ పరామర్శకు విచ్చేసిన

- ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా .

కలిసిన పాలకుర్తి ఆర్య వైశ్య నాయకులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఐ వి ఎఫ్ మండల అధ్యక్షులు కీ. శే. బీజ్జాల సోమన్న కుటుంబ పరామర్శ కోసం విచ్చేసిన ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిసిన పాలకుర్తి ఆర్య వైశ్య నాయకులు .శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వైశ్యులు రాజకీయాలలో రానించాలని, వైశ్యులు ఐక్యమత్యంగా ఉంటూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని తెలిపారు.పట్టణ అధ్యక్షులు రాపాక రఘు జన్మదినం సందర్భంగా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో బజ్జూరి వేణుగోపాల్, చీదర జగదీశ్, రాపాక సత్యనారాయణ, ఇమ్మడి దామోదర్, బోనగిరి రమాదేవి,కృష్ణమూర్తి,రాపాక శేఖర్, గజ్జి సంతోష్, ఇమ్మడి వీరన్న, కొండా సునీల్, బజ్జూరి శ్యామ్ తదితర జిల్లా, మండల నాయకులు కలిశారు, జిల్లా కోశాధికారి రాపాక విజయ్ సమన్వయం చేశారు.







## కాంగ్రెస్ పార్టీలో భిక్కనూరు మండల నాయకుల పలువురిల భారీ చేరికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది వ్యాపారావేత లింగాల రాజబాబు గౌడ్ మరియు అయన అనుచరులు వివిధ పార్టీల నుండి 150 మంది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం లింగాల రాజబాబు మాట్లాడుతూ భిక్నూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తో పాటు 13 వార్డ్ సభ్యులను గెలిపించి మీకు బహుమతిగా ఇస్తామని రాజబాబు చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు విజయ్, సుదర్శన్, సిద్ధారెడ్డి, జనార్దన్, మహిపాల్ రెడ్డి, లింబాద్రి, రాకేష్, జ్ఞానప్రకాష్, డప్పు రవి, భూమయ్య, కర్నాల శ్రీను, తిరుపతి, క్రాంతి, గౌడ సంఘా అధ్యక్షులు సిద్దగౌడ్, సంఘా సభ్యులు వెంకట్ గౌడ్, కిషన్, రాజు, నరగౌడ్ యువజన నాయకులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి వైశ్య సంఘం కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి వైశ్య భవన్లో వైశ్య సంఘం మండల కొత్తకార్యవర్గం సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా మరియు జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.కొత్త కార్యవర్గంలో శ్రీధర్ గుప్తా మండల అధ్యక్షునిగా, ఓరా విట్టల్ గుప్తా ప్రధాన కార్యదర్శిగా, గోరంటి సాయినాథ్ గుప్తా కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ, వైశ్య సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతామని హామీ ఇచ్చారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎల్లారెడ్డి వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## హుస్సేన్'ను ఘనంగా నిర్వహించిన అబ్దుల్ అజీజ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా రామకృష్ణ పూర్ బిలాల్ మసీద్ కమిటీ సభ్యులు ఉద్యోగ విరమణ పొందుతున్న మహమ్మద్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త అబ్దుల్ అజీజ్ మాట్లాడుతు సిరుల తల్లి సింగరేణి సంస్థలో నాలుగు దశాబ్దాల పాటు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న మహమ్మద్ హుస్సేన్ మంచి మానవతావాది అని అన్నారు. ఎ.ఐ.టి.యు.సి కార్మిక సంఘంలో చేరి కార్మికుల హక్కుల కోసం విరామం లేని పోరాటంలో భాగస్వామ్యం అయిన హుస్సేన్ రాజకీయ గురువు అని నేటి రేపటి తరాలకు ఆదర్శప్రాయం అని అన్నారు. బిలాల్ మసీద్ సదర్ నూరుల్, ఆరిఫ్, ఎఐటియుసి నాయకులు అక్బర్ అలీ పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరఫ్, ఖాజా, అన్వర్, అఫ్జల్, అమ్మిద్ అలీ, తాజ్, సర్వర్, షబ్బీర్ అలీ, చాంద్ పాషా, అంకుష్, నూరోద్ధిన్, మాజీహిత్, సర్దార్ ఖాన్, రజాక్, ఇమామ్ అబ్దుల్ అజీజ్, మౌజన్, పాషా తదితరులు పాల్గొన్నారు..



## ఆడపిల్లకు సెల్ఫ్ డిఫఫెన్స్ అవసరం యువనాయకులు విక్రమాదిత్య

**కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి స్కూల్స్ లో చదువుకునే ఆడపిల్లలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా సెల్ఫ్ డిఫెన్స్ అలవాటు చేసుకోవాలని, స్కూల్ లో కూడా వీటి శిక్షన్ ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మెగా పేరెంట్ మీట్ కొరకు మండలం లోని అన్నదేవరపేట అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ హైస్కూల్ కి విచ్చేసిన సందర్భం లో పాఠశాల ల్లో చదువుకునే విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు కలేక్టర్ కు సమస్యలు చెబుతూన్న నేపథ్యం లో అల్లరి మూకలు గురించి పిల్లలు మొబైల్ వినియోగం గురించి, చర్చ వచ్చింది. సమావేశం లొ పాల్గొన్న అల్లూరి మాట్లాడుతూ స్కూల్ నుంచి ఇంటికి, ఇంటి నుండి స్కూల్ కి వచ్చేటప్పుడు ఇబ్బందులు తొలగించుకొనేందుకు కరాటే వంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షన్ కల్గివుండాలని, మొబైల్ వల్ల పిల్లతో ఇబ్బందులు గురించి ప్రస్తావించిన నేపథ్యం లో ఉపద్యాయులగో పాటు తల్లి తండ్రులు పర్యవేక్షణ ఉండాలని అల్లూరి తన అభిప్రాయాన్ని, సూచనను వెల్లడించారు.



## తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి స్కూల్ లో చదువుతున్న పిల్లల చదువు పట్ల వుపాధ్యాయులు తో పాటు తల్లి తండ్రులు కూడా భాద్యత వహించాలని టీడీపీ నాయకులు మాజీ ఎంపిటిసి రేకపల్లి ముత్యాలరావు పేర్కొన్నారు. రావూరుపాడు స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ డే సమావేశంని కి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ, పాఠశాల నుండి వచ్చిన తరువాత పిల్లల ను స్కూల్లో చెప్పిన చదువు కోసం తల్లితండ్రులు ఆరా తీయాలని అన్నారు. ఈ సందర్భన్గా కేకు కట్ చేయించారు. పాఠశాల ఉపాధ్యాయులు యు.రామకృష్ణ, వి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు



## శ్రీ భక్తాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక,భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో 24వ హనుమద్రవ్రత మహెూత్సవలో భాగంగ మూడవ రోజు శుక్రవారం సుదర్శన హెూమానికి శాసన సభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు విచ్చేసి భక్తాంజనేయ స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనకి వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి ఆశీర్వదించరు ఈ కార్యక్రమానికి అల్లూరి విక్రమాదిత్య ముళ్లపూడి.రామచంద్రమూర్తి ,కూచిపు.గణపతి కృష్ణ నాయుడు హనుమంతరావు ఆలయ కమిటీ సొలస గాంధీ, విశ్వనాథన్, స్థానిక డాక్టర్ దత్తాత్రేయులు, తాళ్లపూడి ఆర్.ఆర్.హాస్పిటల్ డాక్టర్ రవి కుమార్, కందుల నాగు, మాజీ ఎంపీపీ కొప్పాక కోటీనిస్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా పేరెంట్స్ టీచర్ డే కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పెద్దేవం గ్రామంలోని జిఎస్ రావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ ని సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు ఉప సర్పంచ్ తోట రామకృష్ణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తోట రామకృష్ణ మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని , తల్లిదండ్రులని పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి వచ్చాక ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో అమ్మ ఒడి అనే పథకాన్ని తల్లులు ఖాతాలోకి సంవత్సరానికి 15000 రూపాయలు తల్లులు ఖాతాలో జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుందని తెలిపారు. గతంలో స్కూల్ డెవలప్మెంట్ కింద 60 లక్షల రూపాయలు శాంక్షన్ చేసి నాడు నేడు పథకం ద్వారా ధార స్కూల్ డెవలప్ చేయడం జరిగిందని, ప్రభుత్వ స్కూల్ లో ఇంగ్లీష్ మీడియం పెట్టి న సంగతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు స్కూలు స్కూల్ హెడ్ మాస్టారు నాగేంద్ర, టీచర్స్ పాల్గొన్నారు.




# విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల గురువుల సమన్వయం అవసరం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో పి ఎం శ్రీ ఉన్నంత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం ఎం శ్రీ రామారావు అధ్యక్షతన జరిగింది. శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడి అన్ని సదుపాయాలు బాగున్నాయి అని అడిగారు విద్యార్థి పురోగతి హాజరు ప్రవర్తన ఉత్తీర్ణశాతం మొదలైన విషయాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి పేరెంట్స్ తో మాట్లాడుతూ పాఠశాలలో భోజనం మౌలిక సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల గురువుల సమన్వయం అవసరమని విద్యార్థులు విద్యాపరంగా, ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో సమాజ అంశాల పై ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తల్లిదండ్రులు తెలుసుకునేందుకు విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ద్రవ్యాలు ఒకప్పుడు మారుమూల మన్యం లో మాత్రమే ఉండేవి నేడు మెరుగైన రవాణా సెల్ ఫోన్ విని యోగాలతో విద్యార్థుల కు సైతం అందుబాటు లోకి వచ్చాయని దీని పట్ల అప్రమత్తం ఉండాలని సమాజం లో చెడు అలవాట్లు మూలంగా క్రైమ్ పెరుగుతుందన్నారు. ఈ క్రైమ్ లో ఎక్కువగా మహిళలు, పిల్లలు బాధితులు గా ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మీ పిల్లలు ను చదివించడమే కాకుండా మంచి ప్రవర్తన కల్గి ఉండేలా జాగ్రత్త లు తీసుకోవాలని పేరెంట్స్ కి సూచనలు చేశారు. ఈ పాఠశాలలో పనిచేసే నా మిత్రుడు కోరిక మీద నేను రావడం



జరిగిం దన్నారు. మాజీ ఎంపీపీ పొట్రు కృష్ణ రంగారావు, వైస్ఎంపీపీ వీర మళ్ళ నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ జొన్నా బాలకృష్ణ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమలో దిసభ్య కమిటీ సభ్యులు కంత మణి రామకృష్ణ జొన్నల గడ్డసుబ్బారాయ చౌదరి సొసైటీ టిడిపి కొవ్వూరు మండల అధ్యక్షులు బేతిన నారాయణ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఏఎంసీ డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ చౌటుపల్లి శివ పెరుగు పోతురాజు పెరుగు సాంబశివ ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ విద్యాకమిటి చైర్మన్ కారింకి వెంకటలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ ఎం.నాగరాజు కోమటి కృష్ణ రాజు సుంకర సత్తిబాబు, వాసిరెడ్డి వెంకటేష్ యెలుబండి వీరవేంకటరావు కామన బుల్లిరాజు, బొల్లా నాగు . ఉపాధ్యాయులు సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పై ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

**తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది-ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి...**

**మంత్రాలయం, డిసెంబర్ 5 (నీలగిరి వార్త)**

మంత్రాలయం:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాఠశాల ల అభివృద్ధి కి చొరవ తీసుకొవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మీడియా ద్వారా కోరారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్పెషల్ కలెక్టర్ అనురాధ తో పాటు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం తో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు.శ్రీ రాఘవేంద్ర స్వామి చిత్రపటం కు పూలమాలలు వేసి నమస్కారించారు. వేదిక పై ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మండల విద్యాధికారి మోహినుద్దీన్, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరోభారావు శాలువ కప్పి,పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్వానంగా ఉండేదని శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆశీస్సులతో స్థలం కేటాయించడంతో ఇక్కడ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు చేపట్టిన నాడు-నేడు పథకం కింద నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. అంతే కాకుండా తాగునీటి సమస్య ఉందని పలువురు విద్యార్థులు మా దృష్టికి తీసుకుని రావడంతో రూ 1.20 లక్షల వ్యయంతో ఎంపీపీ వై.గిరీజమ్మ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించడం



జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎప్పుడైన రాజకీయాలకు అతీతంగా తమ వంతు కృషి సహకారంతో పాటు అభివృద్ధి కి ముందుంటామని వివరించారు.అదే విధంగా ఇదే పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు రాధమ్మ సెపాక్ తక్రా రాజస్థాన్ , అఖిల గట్కా (కర్ర యుద్ధం) పంజాబ్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని విద్యార్థినిలకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామంజులు, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మండల ఇన్ చార్జ్ సి వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మెగా పేరెంట్ టీచర్స్ డే సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా మేజిస్ట్రేట్ కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్, అన్నదేవరపేట ప్రభుత్వ హై స్కూల్, వేగేశ్వరపురం ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి తరగతి గదుల్లో విద్యార్థులతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.తల్లిదండ్రుల బాధ్యత అత్యంత ముఖ్యం అంటూ విద్యార్థుల హాజరు, శైలి, పిల్లల అభ్యాస ప్రక్రియ పై తల్లిదండ్రులు ప్రతిరోజూ పర్యవేక్షించాలి అన్నారు.ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన బోధన వలనప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ఈ పాఠశాలలపైనే ప్రజల విశ్వాసం పెరుగుతోందని, ఇందుకు ఈ పాఠశాలలే ప్రత్యక్ష నిదర్శనం అంటూ అభినందించారు.ఈ సందర్భంగా విలేఖరులతో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం వలన సానుకూల దృక్పథంతో ప్రయోజనకర చర్చలు జరిపినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. సుమారు రెండు గంటల పాటు సానుకూల వాతావరణంలో ప్రొడక్టివ్ డిస్కషన్ జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజున 1,570 స్కూళ్లలో ఎంపీటీమ్ నిర్వహించి ౦ 2.37 లక్షల విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.కలెక్టర్ కీర్తి చేకూరి క్లుప్త సందేశం "పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వం భాగస్వాములుగా కలిసి కృషి చేయాలనే ప్రభుత్వ లక్ష్యం కు ఈనాటి సమా



వేశం సానుకూల స్పందన లభించిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తి తో మన తూర్పుగోదావరి విద్యా రంగాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుదాం." అని పిలుపు ఇచ్చారు.ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో ఎస్.ఎస్.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి, ఎమ్ఇఓ 2 నెహ్రూ, ప్రధానో పాధ్యాయులు రాధిక, ఎం.ఈ.ఓ బాల మణి, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు అల్లూరి విక్రమాదిత్య ముళ్ళపూడి శ్రీరామ చంద్ర మూర్తి, కూచిపూడి గణపతి,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల బారి నుండి యువతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం విఫలం.. ఎఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్

**మంత్రాలయం,డిసెంబర్ 5 (నీలగిరి వార్త)**

ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఉపన్యాసాలు ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం ప్రత్యేక దళాలను ఏర్పాటు చేస్తున్నాం గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత మాది అంటూ ప్రగల్బాలు పలికిన ప్రభుత్వ పెద్దలు నేడు రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్న ఏమైపోయారని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిలు ఏం. రాజు, టీ.థామస్ ప్రభుత్వంను ప్రశ్నించారు. మంత్రాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజు గంజాయి రవాణా జరుగుతుందని ప్రతి రోజు ఎక్కడో ఒకచోట గంజాయిని పట్టుకున్నాం అనే వార్తలు రోజు చూస్తూనే ఉన్నామని ఎప్పుడూ లేనివిధంగా విశ్వ విద్యాలయాలు మొదలుకొని పాఠశాలల వరకు మారుమూల గ్రామాలు మొదలు కొని రాష్ట్ర వ్యాప్తంగా గంజాయిని సేవిస్తున్న వారు దాన్ని విక్రయిస్తున్న వారు గంజాయి విక్రయదారులకు భుజం కాస్తున్న రాజకీయ పార్టీల నేతలు సాగిస్తున్న హత్యలు సమాజాన్ని కలవర పరు



స్తున్నాయని వారు అన్నారు.ఇప్పటికైనా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల పైన నిర్లక్ష్యం విడనాడి వాటిని సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షించి, మత్తు భారీ నుండి విద్యార్థులను యువతను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు, చిన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన - ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ డే నిర్వహించారు నియోజకవర్గం నుండి ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ 9 అర్జీలను అందజేశారు. పింఛన్లు కొరకు.. రెవిన్యూకు సంబంధించి, రేషన్ కరధులు ఇప్పించాలని, కుళాయి పంపు ఇప్పించాలని, వినతులు అందించారు. సమస్యలను ప్రభుత్వ అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠమణి రామకృష్ణ తెలుగుదేశం కొవ్వూరుమండల అధ్యక్షులు, బేతిన నారాయణ . మేకల శ్రీనివాస రావు , పెనుమాక జయరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.




## మాజీ ముఖ్యమంత్రి.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు. సంతకాల సేకరణ

**మార్కాపురం డిసెంబర్ 5 నీలగిరి వార్తా ప్రతినిధి .**

మార్కాపురం,నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ.హాస్పిటల్ ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా 14వ బ్లాక్ లో, 800/- వందలు సంతకాలు ప్రజల వద్ద నుండి సేకరణ చేసి మార్కాపురం పట్టణ అధ్య క్షులు షేక్ సలీం ఇవ్వడం జరిగింది ఈ కార్యాక్రమం లో 14వ బ్లాక్ ఇంచార్జ్ గుమ్మా బ్రహ్మ ,అధ్యక్షులు ఎస్.కె . కరిముల్లా , పోతులూరి సాంబయ్య రామంజి విభూది శివరాములు జోషి వార్డు నాయకులు కార్యకర్తలు ,పాల్గొన్నారు.



## మండలంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**మార్కాపురం, డిసెంబర్ 5, నీలగిరివార్త: ప్రతినిధి**

మండలంలోని పేద, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు సీఎం సహాయ నిధి వరం అందింది. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"సీఎం సహాయ నిధి పేదల పాలిటి మహత్తర శ్రేయోభిలాషి పథకం. అవసరమైన వారు దీన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు అండగా నిలుపుకోవాలి" అని పేర్కొన్నారు.మండలంలో మొత్తం ఉమ్మడిగా ?3,44,102 మంజూరు చేయబడినట్లు తెలిపారు.లబ్ధిదారుల వివరాలు మార్కాపురం మండలం.జవ్వాజి విజయ్ భాస్కర్ రెడ్డి (దరిమడుగు)54,595,బోగెం వెంకటేశ్వర్లు(మాల్యవంతునిపాడు) ?50,000,గోలమారి రేణుక (మిట్టమీదపల్లె) ?20,464, గుండారపు శ్రీనివాసులు (రాజుపాలెం) ?38, 432,వెన్న వెంకటేశ్వర రెడ్డి (నికరంపల్లి) ?84,928,వెన్న రవణమ్మ (కొండెపల్లి) ?%30,000,రాజారపు మోహన్ కపిలేశ్వర్ (మాల్యవంతునిపాడు) ?%42,000, గోమసాని వెంకట మహాదేవ్ (మాల్యవంతునిపాడు) 23,683 లకు చెక్కులు అందజేశారు.



## స్పోర్ట్స్ మేనియా 2025 ను విజయవంతం చేయాలి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**




శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి క్రీడా కార్యక్రమం స్పోర్ట్స్ మేనియా 2025 ఈ నెల డిసెంబర్ 10, 11, 12 మరియు 15 తేదీలలో గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు పొన్నాడ లు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం అథ్లెటిక్స్, జట్టు క్రీడలు సహా పలు విభాగాల్లో పోటీలు జరుగనున్నాయనీ. పోటీలు విజయవంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేపడుతున్నామని సంఘం తెలిపారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు.

## పంచాయితీ కార్యదర్శికి సత్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గత కొన్ని సంవత్సరాలు గా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం కొవ్వూరు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా ప్రమోషన్ పొందినటువంటి దాసరి ముత్యం కి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు చౌటిపల్లి సాంబ శివ పంచాయతీ ప్రెసిడెంట్ నాగార్జున ఉప సర్పంచ్ ఉప్పులూరి నానాజీ పంచాయతీ బోర్డు నెంబర్స్ వైస్ ఎంపీపీ వీరమళ్ళ నారయుడు జనసేన పార్టీ నాయకులుడిఎన్ఎల్ ప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం

**తిరుమల,డిసెంబర్5 నీలగిరి వార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## ఐదురుగు విద్యార్థుల మృతి

### శోకసంద్రంలో కుటుంబాలు

**పల్నాడు,డిసెంబర్5 నీలగిరి వార్త**

చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ రహదారిపై అనుమానిత కంటైనర్‌ను ఆర్టీవో అధికారులు ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కంటైనర్‌ను పట్టుకోవడానికి ఆర్టీవో అధికారులు వారి వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టారు. దీంతో కంటైనర్ డ్రైవర్ ఆపే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించని విద్యార్థులు కారుతో అత్యంత వేగంతో వచ్చి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే నలుగురు విద్యార్థులు అయ్యప్ప మాలలో ఉన్నారు. శనివారం శబరిమల యాత్ర వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తున్న క్రమంలోనే ఈ ఘటన జరిగింది. విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగం వందవరకు ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కారు తునాతునకలై పోయింది.

## ఫిబ్రవరి 8 నుంచి 18వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### అధికారులతో సమీక్షించిన ఇవో

**నంద్యాల,డిసెంబర్5 నీలగిరి వార్త**

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, అర్చకులతో ఈవో శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. గత ఏడాది కంటే 30 శాతం ఎక్కువగా భక్తులకు శివరాత్రి ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. భక్తుల క్యూలైన్లు, మంచి నీరు, పారిశుద్ధ్యం, అటవీ ప్రాంతంలో నడకదారి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఇక, ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి రోజు ప్రభుత్సవం, పాగా లంకరణ, బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనున్నాయి. ఇక, ఫిబ్రవరి 16వ తేదీన శ్రీ మల్లిఖార్జున స్వామి అమ్మవారి రథోత్సవం ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు చర్చించారు. అయితే, 11 రోజుల పాటు వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం తెలిపింది. ఏర్పాట్లు అన్ని జనవరి చివరిలోగా పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మెల్యే మదన్మోహన్ వ్యూహం: సర్పంచ్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రభంజనం ఖాయం!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలను ఎమ్మెల్యే మదన్మోహన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ఆయన వేసిన అసాధారణ వ్యూహాలు పార్టీకి బ్రహ్మాస్త్రంగా మారాయి.కేవలం ఎమ్మెల్యేగా కాకుండా, దార్శనిక శక్తిగా వ్యవహరిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ఆయన దృష్టి పెట్టడం, ప్రజల్లో ఆయనపై ఉన్న అపారమైన విశ్వాసాన్ని పట్టి చూపుతోంది.ఆయన నిరంతర పర్యటనలు మరియు ప్రజలతో మమేకమవుతున్న తీరు కాంగ్రెస్‌కు తిరుగులేని బలాన్నిస్తున్నాయి.ఈ కృషి కారణంగా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచి, ఎల్లారెడ్డి నియోజకవర్గం మొత్తం ఎమ్మెల్యే మదన్మోహన్ పటిష్టమైన ఆధీనంలో ఉందనే సందేశాన్ని ఇవ్వనుంది. జిల్లా డిసిసి అధ్యక్షుడు ఏలేటి మల్లికార్జున్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు సర్పంచ్ ఎలక్షన్స్ లో మదన్మోహన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా కీలకపాత్ర పోషిస్తారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నారు.

## అభివృద్ధిని కాగితాల మీద కాదు ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా.!!

-గ్రామాభివృద్ధికి పగలు రాత్రి పని చేయడానికి సిద్ధం

-పొట్యాల సర్పంచ్ అభ్యర్థి జాడి లోకేష్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5 :**



గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి జాడి లోకేష్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు.గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యంప్రతి కుటుంబం అభివృద్దే అసలు ధ్యేయంలోకేష్మాట్లాడుతూ"పొట్యాల గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా" అని తెలిపారు.యువత, మహిళలకు ప్రత్యేక ప్రణా ళికలుఉపాధి నైపుణ్య శిక్షణలు అందచేయనున్న లోకేష్ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు,రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తారని నమ్మకం "సేవే నా రాజకీయానికి పునాది" లోకేష్ "నన్ను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని కాగితాల మీద కాదు... ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా" అని లోకేష్ ప్రజల్ని కోరారు.

## షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి శ్రీ గాయత్రి కా ప్రొడక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం షార్ట్ ఫిలిం షూటింగ్ మొదలుపెట్టారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం తెలంగాణ ధూం ధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, ఎస్. ప్రభాకర్, ఎండి ఇషాక్ షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు శ్రీ గాయత్రి కా ప్రొడక్షన్ ఆధ్వర్యంలో విక్తార నంద టైటిల్ తో షార్ట్ ఫిలిం తీస్తున్న పట్టణ యువకులను అభినందించారు. షార్ట్ ఫిలిం నటీనటులు పోగుల రమేష్, అబ్దుల్ రహీం, యాసిన్ పాషా, ప్రసాద్, ఎనగందుల మధు, ఉప్పరి సాగర్, దత్తాత్రేయ, డాక్టర్ రాజేశంల పాత్రలను అడిగి తెలుసుకున్నారు.



## హెూంగార్డ్స్ 63వ రైజింగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ కి శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**




హెూం గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ ఉపాధ్యకులు అశోక్ కుమార్ రాష్ట్రం లో హెూం గార్డ్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే వారి ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఈ సందర్భంగా తమ డిమాండ్ లను వివరించారు 1) మరణించిన మరియు పదవి విరమణ పొందిన హెూం గార్డ్స్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిం చాలని, చనిపోయిన హెూంగార్డు వాళ్ళ కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలి కారుణ్య నియామకాలు చేపట్టాలి 2) ప్రస్తుతం మా యొక్క రోజువారి గౌరవ వేతనం 1000 రూపాయలు ఇస్తున్నారు దీనివలన మా యొక్క కుటుంబాల పోషక భారం అవుతుంది . కావున మా ప్రస్తుతం కుటుంబ పరిస్థితి ఆర్థిక సమస్యలు దృష్టిలో పెట్టుకొని రోజువారి వేతనం 1500 రూపాయలు ఇవ్వాలని కోరుకుంటున్నాం 3) కానిస్టేబుల్ మాదిరిగా హెూంగార్డుసుకు ఆరోగ్య భద్రత కార్డు అందించాలి. 4) సాధారణ సెలవులు 15 రోజులు ఇవ్వాలని, తీవ్ర ఆరోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు కానిస్టేబుల్ మాదిరిగా వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వగలరని కోరుకుంటున్నాము అని తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.